నవ్వే దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 6 | జనవరి | 2025 | పేజీలు : 19



## పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

100 పడకల ఆసుపత్రి నిర్మించుకోబోతున్నాం

6 నెలల్లో అంగన్వాడీ భవనాన్ని పూర్తి చేస్తాం

75 లక్షలతో సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణం

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



8 లో





# సంక్షేమ పథకాలు బరాబర్ అమలు చేస్తాం

ప్రజల కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

సంక్రాంతికి రైతు భరోసా ఇవ్వబోతున్నాం

అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం

బీఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుంది

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు సంక్రాంతి సంబరాలతో పాటు విస్తృతంగా ప్రచారం చేయండి

పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోయారు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్/ గీసుకొండ, జనవరి 05, మేజర్ న్యూస్ సూర్య: బీఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన సంక్షేమ పథకాలు బరాబర్ అమలు చేస్తామని డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం గీసుకొండ మండలం విశ్వనాధపురం లో 8.40 కోట్లతో నిర్మించే మూడు 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని ప్రజల కోసం కట్టుబడి ఉందని పాలకుల కోసం కాదన్నారు మిగతా 2లో..

## ఆదాయం లేకున్నా... అంకితభావంతో

- గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చిరుధాన్యాల రుచులు
- నాణ్యత విషయంలో రాజీ పడని మహిళా సంఘాల సభ్యులు
- చిరుధాన్యాలతో తయారుచేసిన వస్తువులకు పెరుగుతున్న గిరాకీ
- మిల్లెట్ యూనిట్ అభివృద్ధి పై దృష్టి సారించిన జిల్లా కలెక్టర్
- కలెక్టరేట్ లో కొనసాగుతున్న మిల్లెట్ పదార్థాల స్టాల్
- జనసమర్థం ఉన్నచోట మరికొన్ని స్టాల్ల ఏర్పాటు
- అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న చెల్పూర్ మిల్లెట్ యూనిట్

7 లో





## రేవంత్ రెడ్డి మోసగాడు

రైతులను నట్టేట ముంచిన రేవంత్ సర్కార్

నేడు రేవంత్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేస్తాం

సిగ్గు నైతిక విలువలు ఉంటే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

రైతు భరోసా మరో మోసం

రైతులను మోసం చేసిన రేవంత్ సర్కార్

రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు

5 లో



## పరకాల నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

ఇప్పటివరకు రూ.500 కోట్లతో అభివృద్ధి పనులు

రూ.8కోట్ల 32 లక్షలతో విద్యుత్ ఉప కేంద్రాలకు డిప్యూటీ సీఎంతో కలిసి శంకుస్థాపన

నిరుద్యోగ యువత కోసం త్వరలో మెగా జాబ్ మేళా

పరకాల మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.45 కోట్లతో డిపిఆర్

గత ఎమ్మెల్యే కాంట్రాక్టుల కోసమే పని చేశాడని ఆరోపణ

డిప్యూటీ సీఎం భట్టికి ఘన స్వాగతం పలికిన పరకాల నియోజకవర్గ ప్రజలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

7 లో

# సంక్షేమ పథకాలు బరాబర్
# అమలు చేస్తాం



మొదటి పేజీ తరువాయి..


కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. గ్రూప్ వన్ పరీక్ష ను విజయవంతంగా నిర్వహించామని, రాష్ట్రంలో మహిళలు ఏ మూల నుంచి ఏ మూలకైనా ప్రయాణం చేసేందుకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య పరిమితి ని ఐదు లక్షల నుంచి 10 లక్షల కు పెంచామన్నారు. 500 లకే గ్యాస్ , 200 యూనిట్ల లోపు వినియోగించే పేదలకు ఉచితంగా విద్యుత్ ,పంటల బీమా, రైతు బీమా అమలు చేస్తున్నామని తెలిపారు. సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తూ.. చివరి గింజ వరకు కొనుగోలు చేశామన్నారు. పాత పథకాలకు కోత విధించకుండా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు పోతుందని పేర్కొన్నారు. మేం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని, రేషన్ కార్డులు, రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించామని ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చుకుంటూ పోతున్నామని తెలిపారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు సగర్వంగా తలెత్తుకొని గ్రామాల్లో ప్రచారం చేయండి.. ఇందిరమ్మ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సంక్రాంతి సంబరాలతో పాటు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పదేళ్లపాటు పాలించిన టిఆర్ఎస్ నేతలు మిగులు బడ్జెట్ లో కూడా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేకపోయారని తెలిపారు. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని, దాదాపు 22 వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేశామని చెప్పారు. ఆధార్ కార్డులో, బ్యాంకు పుస్తకంలో తప్పులు దొర్లి రుణమాఫీ కాకపోతే ఇంటింటికి సర్వే చేసి వారికి కూడా 2 లక్షల లోపు రైతు రుణమాఫీ చేశామన్నారు. బి ఆర్ ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసినా, ఇబ్బందులు సృష్టించిన ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. సంక్రాంతికి రైతు భరోసా ఇస్తున్నట్టు తెలిపారు. ఏడాదికి 12 వేల రైతుల ఖాతాలో జమ చేస్తామని, బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 నుంచి రైతు భరోసా నిధులు రైతులకు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. భూమిలేని నిరుపేద కూలీలు కూడా మా బిడ్డలే.. వారి బ్యాంకు ఖాతాల్లో ఏడాదికి 12 వేలు జమ చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటున్నామని తెలిపారు. బంగారు తెలంగాణ చేస్తామని 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ నేతలు ఇల్లు కూడా ఇవ్వలేదని నా పాదయాత్ర సమయంలో మీరంతా ఆవేదన వ్యక్తం చేశారని, మీ ఆవేదనను అర్థం చేసుకొని ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇల్లు నిర్మించబోతుందని చెప్పారు. ఇంటికి ఐదు లక్షల రూపాయల పెట్టుబడి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ ఏడాది 5వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రతి పని ప్రజల కోసం చేస్తుందని, పెద్ద ఎత్తున సంక్రాంతి సంబరాలు చేసుకోండి.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభి వృద్ధి కార్యక్రమాలను ఇంటిం టికి విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ , ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారదా దేవి, పి. ప్రావిణ్య, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.















## నేడు(సోమవారం)జరిగే ప్రజావాణి రద్దు

### కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



వరంగల్ ప్రతినిధి జనవరి5 మేజర్ న్యూస్(సూర్య): నేడు(సోమ వారం) జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్ర మాన్ని పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని ఆమె ఓ ప్రకటన లో కోరారు.

## నేడు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డు డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రప్రకాష్



శాయంపేట, జనవరి 6, ( సూర్య న్యూస్) : శాయంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ తెలంగాణ రాష్ట్ర కనీస వేతన బోర్డు డైరెక్టర్ (మినిమం వెజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్ ) గా సికింద్రాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్ కార్మిక భవన్ లో సోమ వారం మినిమం వేజెస్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొని చంద్ర ప్రకాష్ చే ప్రమాణ స్వీకారం చేయించను న్నారు. గతంలో చంద్ర ప్రకాష్ 1982లో కాంగ్రెస్ పార్టీలో చేరి, అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తూ అంచలంచెలుగా ఎదిగారు. 1992 లో పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్గా, 1995 లో శాయంపేట గ్రామ సర్పంచిగా, 2001 లో ఎంపీపీగా, శాయంపేట చేనేత సొసైటీ చైర్మన్గా పదవి బాధ్యతలు చేపట్టారు. తన భార్య రమాదేవిని ఎంపీపీగా చేశారు. 2018లో చంద్ర ప్రకాష్ ఎంపీటీసీగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్గా ఎంపిక కాబడ్డారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, చైర్మన్ జనక్ ప్రసాద్ లకు బాసాని చంద్రప్రకాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్మికుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఏబికే రెడ్డి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం



గీసుగొండ జనవరి 5 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కృష్ణానగర్ గ్రామంలో ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రాజ్ కుమార్ శిబిరానికి హాజరైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగొని రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల రాజ్ కుమార్,ఉపాధ్యక్షులు దుడ్డు రాజు,పరకాల నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు మేకల అనిల్,సంఘం మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల నరేష్,మాజీ సర్పంచ్ దౌడు బాబు,దిలీప్ రెడ్డి,వీరస్వామి ,శివ,దశరథం, వెంకటేష్, రాజయ్య,సారయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే

# రైతుల పక్షపాతి



### పాఖాల చెరువు రబీ ఆయకట్టుకు సాగు నీరును విడుదల

### పాఖాల ఆయకట్టు రైతులకు రబీ సాగుకు పూర్తి ఆయకట్టు వరకు నీరు అందిస్తాం

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు



నర్సంపేట, జనవరి 5, మేజర్ న్యూస్ (సూర్య): పాకాల చెరువు కింద రబీ పంటకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.ఆదివారం రోజున (యాసంగి) రబీ పంటకు నీరు అందించేందుకు పాకాల చెరువు కట్టపై ఉన్న కట్ట మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి అనంతరం తూముల వద్ద గంగమ్మ తల్లికి పూజ లు చేసి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రబీ సీజన్ కి చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందిస్తామని అన్నారు,దేవాదుల పైప్ లైన్ ద్వారా దాదాపు 90 రోజులు పాటు మోటార్ల ద్వారా నీటిని పోయించలనే సంకల్పంతో 10 రోజుల నుండి మోటార్ల ద్వారా నీటిని పంపిస్తున్నమని అన్నారు. దాదాపు 220 కోట్లతో పాఖాల చెరువు క్రింద ఉన్న కాలువల శాశ్వత నిర్మాణ మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపించండం ప్రభుత్వం వద్ద మంజూరు దశలు ఉన్నాయని ,వచ్చే సిజన్ వరకు పనులకు ప్రారంభించుకోవడం జరుగుతుంది అని అనరు. వేలాది మంది రైతుల.చిరకాల కోరిక తీర్చడం నా ధ్యేయం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే గారు వర్షాకాలం మొదలు వచ్చే తుపాను ప్రభావం వలన ఇబ్బంది కలగకుండా తక్కువ రోజుల పంటగల విత్తనాల్ని వారి పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యక ర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమళ యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

శాయంపేట, జనవరి 5, ( సూర్య న్యూస్) : మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు మాలధారణలో 41 రోజుల కఠిన దీక్షను పూర్తి చేసుకొని ఆదివారం గ్రామంలోని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. కఠినమైన అయ్యప్ప స్వామి నియమ నిబంధనలతో 41 రోజులపాటు దీక్ష చేసిన స్వాములుకు ఉదయం దేవాలయంలో గురుస్వామి రాచర్ల ప్రకాష్ ఇరుముడి కట్టి స్వాముల యాత్రకు సిద్ధం చేశారు. అనంతరం వంగల పరమేశ్వర్ గృహంలో శబరిమలై యాత్రకు బయలుదేరి వెళుతున్న





అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు శబరి యాత్రకు స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషలతో భజనలు చేసుకుంటూ శబరిమలై యాత్రకు బయలు దేరివెళ్లారు.ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ గురు స్వామి సామల బిక్షపతి, దిద్ది రమేష్ స్వామి,బొల్లపల్లి సదానందం స్వామి, సతీష్ స్వామి,వినుకొండ రాజ్ కుమార్ స్వామి, గట్టు కిషన్ స్వామి, గోరంటల ప్రశాంత్ స్వామి,వనం విశాల్ స్వామి, మోతుకూరి ఉమాశంకర్ స్వామి,శ్రీకాంత్, హరిబాబు, పాల్గొన్నారు.

పరకాల రూరల్ జనవరి 5 మేజర్ న్యూస్: పరకాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవులుగా డాక్టర్ లలితా దేవి రాజేశ్వరప్రసాద్ నిలు స్తున్నారు. పరకాల పట్టణ కేంద్రంలో లలిత నర్సింగ్ హోమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి కొన్ని ఏళ్లుగా ఆస్పత్రిలో డాక్టర్ రాజేశ్వర ప్రసాద్. జనరల్ ఫిజీషియన్ .స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ లలితా దేవి .మరియు ఇతర డాక్టర్లచే పరకాల డివిజన్ మరియు ఇతర డివిజన్ పరిధిలోని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ఏకైక లక్ష్యంగా కంకణం కట్టుకున్నారు.




### లలిత నర్సింగ్ హోమ్ లో ప్రతి శనివారం ఉచిత వైద్య సేవలు

50 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు మరియు షుగర్ వ్యాధి గృహస్తులకు లలితా నర్సింగ్ హోమ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ డాక్టర్ లలితా దేవి

# ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవులు

ప్రతి శనివారం ఉచిత వైద్య సేవలు అందిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేస్తూ పేద ప్రజలకు ఆపద్బాంధవులుగా నిలుస్తున్నారు.

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా పేదలకు మెరుగైన సేవలు డాక్టర్ లలితాదేవి






- అనాథ పిల్లలను హక్కున చేర్చుకున్న అపర భగీరథులు
- పరకాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే వారి ఏకైక లక్ష్యం
- అనాథ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్న డాక్టర్స్ దంపతులు
- పేద ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న డాక్టర్ లలితాదేవి. డాక్టర్ రాజేశ్వర ప్రసాద్

స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ లలితాదేవి ప్రభుత్వ వైద్య సంస్థలలో సూపర్డెంట్ గా హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా మరియు కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహి స్తూ వైద్య సేవలలో ఉన్నత స్థానాలలో నిలిచి ఉన్నత అధికారులతో అరుదైన గౌరవం తెచ్చుకు న్నారు. జిల్లాలోని అన్ని ప్రవేట్ ఆసుపత్రులలో నిబంధనలు ఏర్పాటుచేసి ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన వారికి ధరల పట్టిక ఆగుపడే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ ఆసుపత్రులలో ఏర్పాటు చేసేందుకు కృషి చేయడం జరిగింది. వైద్య సేవలలో పేద ప్రజలకు అన్యాయం చేయకుండా మెరుగైన వైద్యం అందించాలంటూ అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ లలితాదేవి.

### అనాథ పిల్లలను హక్కున చేర్చుకున్న డాక్టర్స్ దంపతులు

తల్లిదండ్రులు కోల్పోయిన ఆరుగురు అనాథ పిల్లలను డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ డాక్టర్ లలితా దేవి హక్కున చేర్చుకొని వారిని ఉన్నత చదువు లు చదివిస్తూ విద్యాబుద్ధులు నేర్పిస్తూ ఉన్నత స్థాయికి వెళ్లేం దుకు కృషి చేస్తున్న. డాక్టర్స్ దంపతులు. అనాథ పిల్లలకు తల్లి తండ్రి వారే అయి అండగా నిలిచిన దేవుళ్ళు.



### పోపా ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం అభివృద్ధికి కృషి

పద్మశాలీ సేవా సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ పలు కార్యక్రమాలు చేపడుతూ పోపా ఆధ్వర్యంలో హాస్పిటల్ ఆవరణలో ముగ్గుల పోటీలు ఆట పాటల పోటీలు మరియు ఇతర కార్యక్రమాలు చేపడుతూ పద్మశాలి సేవా సంఘం బలోపేతానికి కృషి చేస్తు పద్మశాలీల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేసిన డాక్టర్స్ దంపతులు. .

### పరకాలలో అతిపెద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు కృషి

తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పరకాల పట్టణ కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఏర్పాటుకు డాక్టర్ లలితాదేవి రాజేశ్వరప్రసాద్ పద్మశాలి సేవా సంఘం నాయకులతో మంతనాలు జరిపి ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది అదేవిధంగా ప్రతి ఏటా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుచున్నది. .

# గురుకుల పాఠశాలను అకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**విద్యార్థుల కు అందిస్తున్న పౌష్టికాహారం పరిశీలించిన కలెక్టర్**

**తరగతి గదులు, మరుగుదొడ్లు వంటశాల పరిశుభ్రంగా ఉండేలా చూడాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

వరంగల్ ప్రతినిధి జనవరి5 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లాలోని ఉర్స్ గుట్ట లోని మహాత్మా జ్యోతిబా పూలే సంక్షేమ గురుకుల పాఠశాలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ చేశారు. ఆకస్మిక తనిఖీలో హాస్టల్ పరిసర ప్రాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారం విద్యార్థినులకు పౌష్టికాహారం అందిస్తున్న విదానాన్ని పరిశీలించి విద్యార్థినులతో





కలిసి సంభాషించారు. పదవతరగతి చదువుతున్న విద్యార్థినులకు పరీక్ష కిట్స్ పంపిణీ చేయగా వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వంటశాల, ఆహార పదార్థాలు, వంట దినుసులను నిలువ చేసే విదానాన్ని, బియ్యం శుద్ధి చేసే యంత్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏ క్షణంలోనైనా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. పాఠశాల, వంటశాల, తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో బీసీ సంక్షేమ అధికారి పుష్పలతా,జడ్పీ సీఈవో రాం రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి మోసగాడు



హనుమకొండ, జనవరి 05, మేజర్ న్యూస్ సూర్య: రేవంత్ సర్కార్ రైతులను నట్టేట ముంచిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సిగ్గు , నైతిక విలువలు ఉంటే వెంటనే రాజీనామ చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం రైతు రుణ విమోచన కమిటీ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్ల తో కలిసి పెద్ది విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మే 6 న ఓరుగల్లు వేదికగా 2022 రాహుల్ గాంధీ , ఖర్గే , ప్రియాంక గాంధీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షుని హోదాలో రేవంత్ రెడ్డి భరోసా ఎకరానికి 15వేలు ఇస్తామని హామి ఇచ్చారని చెప్పారు. రైతు డిక్లరే షన్ సైతం ప్రకటించారని పేర్కొన్నారు. కానీ నిన్నటి కేటినేట్ నిర్ణయం రైతులను మోసం చేయడమేనని అన్నారు. రేవంత్ నిర్ణయం రైతులను విస్మయం చెందేలాఆ చేసిందని చెప్పారు.నాడు దొడ్డు, సన్నాలకు బోనస్ అని నేడు కేవలం సన్నాలకే 30 శాతం మందికే ఇచ్చారని చెప్పారు. రుణ మాఫీ కేవలం 30 శాతానికే పరిమితం చేశారని తెలిపార. నాడు కేసీఆర్ ఏది చేసిన విమర్శించిన కాంగ్రెస్ నాయకులు నేటి కేబినెట్ మంత్రులు ఒక్కరు కుడా రైతు భరోసా పై ఇప్పటి వరకు మాట్లా డలేదన్నారు.రైతు భరోసా పై మంత్రి వర్గం తప్పించు కొని తిరుగుతుందన్నారు. పొంగులేటి , శ్రీధర్ బాబు రైతు భరోసా పై ఎందుకు మాట్లాడం లేదన్నారు. రేవంత్ రెడ్డి రైతులను మోసం చేశాడని రేవంత్ రెడ్డి పై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి పై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. రైతుల తిరుగుబాటు ఓరుగల్లు నుంచే మొదలు అవుతుందని చెప్పారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు పల్లెల్లో తిరిగలేరని తెలిపారు. రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులను రేవంత్ రెడ్డి మోసం చేశాడని చెప్పారు. కేసీఆర్ మీద కోపంతో రైతులకు అన్యాయం చేయాలని, పంటలను ఎండ బెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. నాడు కరెంటు పోతే అశ్చర్యం .... కానీ నేడు కరెంటు ఉంటే అశ్చర్యమన్నారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనియొద్దన్నారు. రైతులకు బాకీ పడ్డ నిధులు తెలిపేందుకు రైతులకు అవగాహన కల్పించేందుకు పోస్టర్ ను విడుదల చేశారు. సమావేశంలో మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పులి రజినీకాంత్, భరత్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ నెట్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

పర్వతగిరి (జనవరి 5) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం కల్లెడ వనిత అచ్యుతాభాయ్ కళాశాల లో ఆదివారం నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్.ఎస్.ఎస్) యూనిట్, నిట్ వరంగల్, గ్రామీణ సమాజాల అభ్యున్నతి కోసం, సామాజిక బాధ్యతను పెంచేందుకు రూపొందించిన ఒక సామాజిక సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాభై నాలుగు మంది విద్యార్థులు ,ఆచార్యులు రాములు గారు ,శ్యాం గారు పాల్గొన్నారు. ఎన్.ఎస్.ఎస్ జనరల్ సెక్రటరీలు అభినవ్ ,దివ్య మానస పర్యవేక్షణలో





జరిగిన ఈ కార్యక్రమం విద్య, ఆరోగ్యం, మరియు అవగాహన పెంపొందించే కార్యకలాపాలను చేపట్టి సమాజంలో అనేక కీలక సవాళ్లను ఎదుర్కోవడంపై దృష్టి పెట్టింది.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఈఏ. జనార్ధన్ కూడా హాజరై, తన ప్రేరణాత్మక మాటలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆ తరువాత గ్రామంలో ఒక ర్యాలీ నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యమైన అంశాలు, ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు మరియు అవకాశాల గురించి అవగాహన పెంచే ఒక సదస్సు నిర్వహించడం. అలాగే,నలుగురు వైద్య బృందంతో ఒక వైద్య శిబిరం ఏర్పాటు చేసి, గ్రామస్తులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు మరియు వారిచే సహాయం అందించారు.ఇక, బాలికల విద్య మరియు శక్తివంతమైన




అభ్యాసం మీద ఒక ప్రత్యేక శిక్షణ ఇవ్వబడింది, గ్రామంలో అభివృద్ధి తేవడంలో నూతన మార్పును ప్రేరేపించింది. ఆపై వాలంటీర్లు స్థానిక ఆర్డిఎఫ్ వనితా అచ్చుత పాయి విద్యాలయ జూనియర్ కళాశాల సందర్శించి, విద్యార్థులతో సంభాషించి, జేఈఈ ప్రిపరేషన్ గైడెన్స్ అందించారు. కార్యక్రమం చివరగా, ఈ రోజు జరిగిన కార్యక్రమం యొక్క ఫలితాలు మరియు ప్రభావం గురించి సారాంశాన్ని ఇచ్చే ఒక చర్చ నిర్వహించడం జరిగింది. వాలంటీర్లు మరియు గ్రామస్థుల ప్రతిపాదనలు మరియు ఉత్సాహం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిలిపాయి. ఈ కార్యక్రమం ద్వారా సామూహిక చర్య, సామాజిక మూలధనం, మరియు స్వావలంబన యొక్క ప్రాధాన్యతను బలపరిచింది.ఇది గ్రామీణ అభివృద్ధి, సామాజిక సంక్షేమం కోసం అనేక విధాలుగా ముందుకు సాగడంలో కీలకమైన దారితీస్తుం.

# డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ఘన స్వాగతం





గీసుకొండ ,జనవరి 0 5 ,మేజర్ న్యూస్ సూర్య : వరంగల్ పర్యటనలో భాగంగా ఆదివారం వరంగల్ నిట్ కు చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ నిట్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, శాసన మండల సభ్యులు బసవరాజ్ సారయ్య ,వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఎన్పీడీసీఎల్ చైర్మన్ వరుణ్ రెడ్డి తదితరులు పూల మొక్కలు, పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.







## బీవీపీ ఆధ్వర్యంలో రైతులకు పవర్ స్ప్రేయర్ల పంపిణీ




గీసుగొండ జనవరి 5 మేజర్ న్యూస్ (సూర్య)నిరుపేద రైతులకు అండగా ఉండడం కోసం బీవీపీ ఆధ్వర్యంలో రైతులకు పవర్ స్ప్రేయర్లను పంపిణి చేసినట్లు భారత్ వికాస్ పరిషత్ సెక్రటరీ సత్యనారాయణ రావు తెలిపారు.ఆదివారం భారత్ వికాస్ పరిషత్ (బీవీపీ)ఆధ్వర్యంలో అధామ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో కొమ్మాల గ్రామం లోని విష్ణుప్రియ గార్డెన్ లో రైతులకు పవర్ స్ప్రేయర్లను ఉచితంగా పంపిణీ చేశారు. బీవీపీ ఉపాధ్యక్షుడు చంచల్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గోఆదారిత ఉప్పల్ ఉత్పత్తుల గురించి వివరించారు. బీవీపీ కార్యదర్శి సత్యనారాయణ రావు మాట్లాడుతూ సమాజంలో వివిధ వర్గాల వారికి తాము తోడ్పాటున అందిస్తున్నామని, నిరుపేద రైతు కుటుంబాలకు ఆశగా ఉండటం కోసం పవర్స్ప్రేయర్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.గీసుగొండ మండలంలోని అనంతారం,ఎల్కుర్తి కొమ్మాల,విశ్వనాధపురం గ్రామాలకు చెందిన రైతులను ఐదుగురిని ఒక యూనిట్ గా చేసి 7 గ్రూపులుకు గాను(35 మంది రైతులకు)7 పవర్ స్ప్రేయర్లను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో వివేకానంద ప్రసాద్, జైపాల్ రెడ్డి,దామోదర్, గ్రామ పెద్దలు హనుమంతరావు,జాన్ విక్రమ్,శ్రీనివాస్,ప్రవీణ్,రైతులు పాల్గొన్నారు.

# పర్యాటక పటంలో కోటగుళ్ళు, గణపసముద్రానికి చోటు

### తెలంగాణ టూరిజం విడుదల చేసిన వీడియోలో స్థానం

### ప్రపంచవ్యాప్తంగా ప్రచారం నిర్వహించనున్న పర్యాటకశాఖ

### హర్షం వ్యక్తం చేసిన కోటగుళ్ల పరిరక్షణ కమిటీ

గణపురం, జనవరి 05 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రచారం కోసం చిత్రీకరించిన వీడియోలో జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు మత్తడికి చోటు దక్కింది. ప్రభుత్వం మొదటిసారి పర్యాటక అందాలు, వారసత్వ కట్టడాలుగా పేరొందిన కాకతీయుల గణపురం కోటగుళ్లు, గణప సముద్రాలకు సముచిత స్థానం కల్పించింది. రామప్ప దేవాలయం, భూదాన్ పోచంపల్లి, యాదగిరిగుట్ట ఆలయం. పాండవుల గుట్ట, నాగార్జున సాగర్, జోడేఘాట్ లోయ, నల్లమల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కిన్నెరసామి వైల్ లైఫ్ సాంక్చురి, ప్రాజెక్టు కొమురం భీంప్రాజెక్టు, ఎస్సారెస్పీ(నందిపే), బ్యాక్ వాటర్స్ తెలంగాణ అవేట్స్యు వీడియో చిత్రంలో ఉండగా రాష్ట్రంలోని ముఖ్య పర్యటక ప్రాంతాల సరసన గణపురం కోటగుళ్లు (గణపేశ్వరాలయ సముదాయం), గణప సముద్రాలను వీడియో చిత్రంలో అవకాశం కల్పించారు.



సుమారు నిమిషం నిడివి గల పర్యటకశాఖ ప్రచార వీడియోలో నిలిపి వాటి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పారు. పర్యటకశాఖ వెబ్ సైట్ లో పొందుపరిచారు. గత 18 సంవత్సరాలుగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ నిర్వహణ కొనసాగుతుండగా ఎట్టకేలకు పర్యాటక పటంలో చోటు దక్కడం పట్ల కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ హర్షం వ్యక్తం చేసింది.





# పరకాల నియోజకవర్గ అభివృద్దే లక్ష్యం

గీసుగొండ జనవరి 5 మేజర్ న్యూస్ (సూర్య) పరకాల నియోజకవర్గ అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మొగిలిచర్ల గ్రామంలో రూ.8కోట్ల 32 లక్షలతో నిర్మిస్తున్న విద్యుత్ ఉప కేంద్రాలకు డిప్యూటీ సీఎం తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరకాల నియోజక వర్గంలో ఇప్పటివరకు సుమారు 400 కోట్ల 79 లక్షల రూపాయల నిధులు



రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరైనాయని, మరో 107 కోట్లు మంజూరై ప్రతిపాదనలో ఉన్నాయన్నారు.రైతు రుణమాఫీ ద్వారా 26994 మంది రైతులకు 221 కోట్ల 27 లక్షల 64 వేల రూపాయల రైతు రుణమాఫీ జరిగిందని, అలాగే సీఎంఆర్ఎఫ్ నుండి 1092 మంది లబ్ధిదారులకు 4 కోట్ల 42 లక్షల 65 వేల రూపాయల్లో చెక్కులను పంపిణీ చేసామన్నారు.కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకం ద్వారా 1483 మంది లబ్ధిదారులకు 14 కోట్ల






84 లక్షల 72, వేల 28 రూపాయల చెక్కులను పంపిణీ చేసామని, రైతు బీమా ద్వారా 142 మంది రైతులకు 7 కోట్ల పదిలక్షలు ఇచ్చామన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించి భూమి కోల్పోయిన రైతులకు 100 గజాల స్థలం ఇవ్వాలని కోరగా, ఇటీవల 863 మంది కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 863 ఇండ్లకు గాను 43 కోట్ల 51 లక్షల రూపాయలు, నాలాల అభివృద్ధి కోసం 169 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించడం జరిగిందన్నారు. నియోజకవర్గం లో మినీ ఇండస్ట్రీ పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని, మండలానికి ఒకటి చొప్పున సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామన్నారు.నిరుద్యోగ యువతీ యువకులకు త్వరలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నడికూడ మండలంలో వేర్హౌస్ కార్పొరేషన్ నుండి వ్యవసాయ ఉత్పత్తిలో నిలువ చేసుకునే నిమిత్తం గోదాంలు ఏర్పాటు చేయబోతున్నామన్నారు.పరకాల మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం 45 కోట్లతో డిపిఆర్ తయారు చేసామని అన్నారు. ఇందులో భాగంగా టి యు ఎఫ్ ఐ డీసీ ద్వారా 15 కోట్లు కేటాయింపు, పాత నిధులు 9 కోట్లు ఉన్నాయని అన్నారు. మరో 20 కోట్లు సింగరేణి, కోల్ టీఎస్ జెన్కో నిధుల నుండి ఇప్పించి సహకరించాలని కోరారు. అదేవిధంగా అక్కంపేట గ్రామం రెవెన్యూ గ్రామం గా తెలంగాణ రాజ పత్రం సంఖ్య 160/ఎ తేదీ 15 మార్చ్ 2024 రోజున గెజిట్ రావడం జరిగిందని, ఈరోజు గ్రామ ప్రజలకు రాజ పత్రాన్ని అందజేశారు.



# ఆదాయం లేకున్నా... అంకితభావంతో

భూపాలపల్లి సూర్య ప్రతినిధి: గణపురం రూరల్ జనవరి05 మేజర్ న్యూస్: నేటి తరానికి తెలియని చిరుధాన్యాలు వాటి పదార్థాలు నేడు పల్లె ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి వస్తున్నాయి. సరైన ఆదాయం లేకున్నా అంకితభావంతో మహిళా సంఘాల సభ్యులు ఇప్పుడిప్పుడే ఆ పదార్థాల రుచులను పల్లె, పట్టణ ప్రాంతాల ప్రజలకు అందిస్తున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో మిల్లెట్ యూనిట్ ను ఏర్పాటు చేసి మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించింది. కానీ సరైన ప్రచారం లేక మిల్లెట్ యూనిట్ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం లేదు.రూ కోటికి పైగా వెచ్చించి ప్లాంట్ ఏర్పాటు జిల్లాలోనే ప్రతిష్టాత్మకంగా రూ. కోటికి పైగా నిధులు వెచ్చించి అన్ని రకాల యంత్రాలను ఏర్పాటు చేశారు. మహిళా సంఘాలకు బాధ్యతలను అప్పగించి నిర్వహణ ప్రారంభించారు. కానీ సరైన మార్కెటింగ్ విధానం లేకపోవడంతో మహిళా సంఘాల సభ్యులు సరైన ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారు.





### జిల్లాలో ప్రస్తుతం ఒకేచోట స్టాల్ ఏర్పాటు

ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో మాత్రమే ఒక స్టాల్ కొనసాగుతుంది. అక్కడ చిరుధాన్యాల తో చేసిన పదార్థాలకు మంచి ఆదరణ లభించినప్పటికీ యూనిట్ కు మాత్రం సరిపడా ఆదాయం పెరగడం లేదు. దీంతో మహిళా సంఘాల సభ్యులు కొంత నిరుత్సాహానికి గురవుతున్నారు.

### ఇప్పుడిప్పుడే ప్రజల్లోకి చిరుధాన్యాల పదార్థాలు

యూనిట్ లో చిరుధాన్యాలతో తయారయ్యే వస్తువులు ఇప్పుడిప్పుడే ప్రజల్లోకి వెళుతున్నాయి. ప్రస్తుతం మూడు నుండి ఐదు రకాల పదార్థాలు మహిళా సంఘాల సభ్యులు తయారు చేస్తున్నారు. నాణ్యత శుభ్రతకు ప్రాధాన్యమిస్తూ ఆరోగ్యకరమైన పదార్థాలను అందించే ప్రయత్నం చేస్తున్నారు. బయట మార్కెట్ కన్నా 30 శాతం తక్కువ ధరకు ఇక్కడి పదార్థాలు విక్రయిస్తున్నాను.



### మార్కెటింగ్ కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలి

కోటి రూపాయలు వెచ్చించి ఏర్పాటుచేసిన ప్లాంట్ నిర్వహణ కు తయారైన పదార్థాల విక్రయానికి ప్రత్యేకంగా మార్కెటింగ్ బృందాన్ని ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందని అభిప్రాయం వ్యక్త మవుతుంది చిరుధాన్యాల వల్ల వాటి పదార్థాలతో తయారుచేసిన తినుబండారాల వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో ప్రజలకు వివరించే విధంగా మార్కెటింగ్ బృందాన్ని ఏర్పాటు చేయాలని యూనిట్ నిర్వహించేమహిళా సంఘాల సభ్యులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### యూనిట్ అభివృద్ధిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి

చెల్పూర్ లో ఏర్పాటు చేసిన మిల్లెట్ యూనిట్ అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక దృష్టి సారించారు. మొదట కలెక్టరేట్ లో స్టాల్ ఏర్పాటు చేసేందుకు చొరవ తీసుకున్నారు. ముఖ్యంగా జిల్లాకు వచ్చే మంత్రులు ఉన్నతాధికారులను తీసుకువచ్చి వారికి చిరుధాన్యాల రుచులను పరిచయం చేయిస్తున్నారు. త్వరలో జిల్లాలో జన సమర్థం ఎక్కువగా ఉండే చోట మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొత్త స్టాళ్లను ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. స్టాల్ ఏర్పాటు సంఘాలకు అవసరమయ్యే సామాగ్రిని కూడా త్వరలో అందించనున్నారు.

# పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**100 పడకల ఆసుపత్రి నిర్మించుకోబోతున్నాం**

**6 నెలల్లో అంగన్వాడీ భవనాన్ని పూర్తి చేస్తాం**

**75 లక్షలతో సీసీ రోడ్లు సైడ్ డ్రైనేజీల నిర్మాణం**

**మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



స్టేషన్ ఘనపూర్, జనవరి 5,మేజర్(సూర్య):పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కోమటి గూడెం గ్రామంలో పొట్లపల్లి సరళ దేవి జ్ఞాపకార్థం ఆమె భర్త దాత పొట్లపల్లి రామచంద్రం అందించిన స్థలంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పేద ప్రజలకు అత్యాధునిక వసతులతో కూడిన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. అతి త్వరలో నియోజకవర్గ కేంద్రంలో 46కోట్లతో 100పడకల ఆసుపత్రి నిర్మించుకోబోతున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని, మరో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రతిపాదనలు పంపించినట్లు వెల్లడించారు. ఘనపూర్ రిజర్వాయర్ నుండి నవాబ్ పేట రిజర్వాయర్ కు వెళ్లే 4ఎల్ ప్రధాన కాలువకు సిసి లైనింగ్ చేయడానికి 148కోట్లు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయాన్ని తెలిపారు. ఈ యాసంగి లోగ కోమటి గూడెం గ్రామానికి గోదావరి జలాలు అందిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే జనగామ డిపో మేనేజర్ తో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పిస్తానని అన్నారు.

### అక్కపల్లిగూడెం గ్రామంలో

గ్రామంలో నూతంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం 12లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణానికి భూమి పూజ చేసీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కవల పిల్లలైన చిన్నారులకు అన్న ప్రాసన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. 6నెలల్లో అంగన్వాడీ భవనాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అక్కపెల్లి గూడెం గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న కాలువపై త్వరలోనే బ్రిడ్జ నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. అక్కపెల్లి గూడెం గ్రామానికి ఈ ఏడాది 30ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తున్నట్లు ప్రకటించారు. అర్హులైన నిజమైన లబ్ధిదారులకు ఇల్లు అందే విధంగా చూడాలని గ్రామస్తులకు సూచించారు. పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామస్తుల ఆశీర్వాదం ఉండాలని కోరారు.

### ఇప్పగూడెం గ్రామంలో

75లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల రోజుల క్రితం ఇప్పగూడెం గ్రామంలో గ్రామ సభ నిర్వహించుకున్నామని ఆ సమావేశంలో ప్రాధాన్యత క్రమంలో పనులు చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అందులో భాగంగానే నేడు 75లక్షలతో గ్రామంలో సిసి రోడ్డు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. ఇది కేవలం మొదటి అడుగు మాత్రమే నని, అతి త్వరలో ఇప్పగూడెం గ్రామ ప్రధాన రహదారిని 4లైన్ల రహదారిగా అభివృద్ధి చేయడంతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. దింతో పాటు వచ్చే ఏడాదిలోపు గ్రామంలోని అంతర్గత సిసి రోడ్లను పూర్తి చేసుకుందామని హామీ ఇచ్చారు. సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానున్నాయని ఇప్పగూడెం గ్రామానికి గతంలోనే చెప్పినట్లు 100ఇళ్లను మంజూరు ఇస్తానని తెలిపారు. జనవరి నుండి వ్యవసాయం చేసే రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా అందించనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నలకు 500రూపాయలు బోనస్ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,చిల్పూర్ గుట్ట గుడి ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎంపీడీఓ విజయశ్రీ,ఎంపీవో నర్సింగరావు, పీఆర్ డిఈఈ రాజగోపాల్ రావు,డిఎంహెచ్ వో డా. మల్లికార్జునరావు, డిప్యూటీ డిఎంహెచ్ వో డా.సుధీర్,ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్,మెడికల్ ఆఫీసర్ ప్రణీత,డా.అజయ్ కుమార్,పంచాయతి కార్యదర్శి లకావత్ సంతోష్, మాజీ సర్పంచ్ కడుదుల జ్యోతి నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఐలయ్య,మేడిద భూపాల్,గొడుగు రాజయ్య,జిల్లా నాయకులు నెలమంచ అజయ్ రెడ్డి, పల్లె రవీందర్ గౌడ్ ఎం,మంద రాజు,దైద ఇలిషన్, మందపురం ఎల్లగౌడ్,పోలేపెల్లి రంజిత్ రెడ్డి, కత్తుల కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిసిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

**ఎమ్మెల్యే చేతుల మీదుగా డీసీసీబీ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ**



వర్ధన్నపేట,05జనవరి(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిశారు.ఆదివారం హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టెస్కాబ్,డీసీసీ బ్యాంక్ నూతన సంవత్సర క్యాలెండర్,డైరీనీ ఎమ్మెల్యే నాగరాజు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా,56 డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్



కందుకూరి పూర్ణ చందర్,రామంచ ఐలయ్య, రవి,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### -మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి, జనవరి 5(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని ఏకే తండా కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మూడు చక్రు నాయక్ అనారోగ్యంతో హన్మకొండ లోని పినాకిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదివారం హాస్పిటల్ కి వెళ్లి చక్రు నాయక్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## 5వ రోజుకు చేరుకున్న హమాలి కార్మికుల సమ్మె



చిట్యాల, జనవరి 5 మేజర్ న్యూస్: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సివిల్ సప్లై హామాలి కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరుకున్నాయి. హమాలి కార్మికుల సమ్మెకు ధర్మ సమాజ్ పార్టీ సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్ మాట్లాడుతూ హమాలీల న్యాయమైన డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చి, పెంచిన రేట్లకు సంబంధించిన జీవోను విడుదల చేసి అమలు చేయాలన్నారు. 40 సంవత్సరాలుగా హమాలీ పని చేస్తున్న వీరికి ఎలాంటి గుర్తింపు లేక ఉన్నారు. వీరిని తక్షణమే నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గుండ ఓంకార్, పర్లపల్లి కుమార్, పుల్ల అశోక్, హమాలి కార్మికులు సరిగొమ్ముల సురేష్, ఆరేపల్లి సమ్మయ్య, గుర్రపు నర్సయ్య, దాసారపు సాంబయ్య, శీలపాక నాగరాజు, మొలుగూరి ఐలయ్య, అరేపల్లి ఎల్లయ్య, అరపల్లి శ్రీనివాస్, ముత్యాల మధు, సరిగొమ్ముల రాజేందర్, కట్కూరి కుమార్, జన్నే సుమన్, కట్కూరి శ్రీనివాస్, అరేపల్లి వినోద తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ ల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ స్టేట్ జెన్ కో ప్రధాన కార్యదర్శి మల్లయ్య




గణపురం, రూరల్ జనవరి 05 మేజర్ న్యూస్ సూర్య: తెలం గాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభ సందర్భంగా తెలంగాణ స్టేట్ జెన్ కో ప్రధాన కార్యదర్శి చిలువేరు మల్లయ్య ఆర్టిజన్ కార్మికులు సమస్యలపై రాష్ట్ర కమిటీ కి ఆదివారం అందించారు. జెన్ కో రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా సెలవు ఇవ్వాలని ఆర్టిజన్ కార్మికులు మృతి చెందితే వారి కుటుంబానికి విద్యార్హతలను బట్టి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. పింఛన్ విధానం విద్యుత్తు ఉద్యోగులందరికీ వర్తించాలని రాష్ట్ర కమిటీ ద్వారా యాజమాన్యానికి మన కమిటీ ద్వారా సాధించాలని తెలిపారు. ఆర్టిజన్ కార్మికులకు ఆరోగ్య కార్డు ఆన్ లిమిటెడ్ ద్వారా ఇప్పించాలని ఆర్టిజన్ కార్మికులకు మెడికల్ లీవ్స్ కూడా చేయాలని మహాసభ ద్వారా ప్రతిపాదన చేసి యాజమాన్యం ద్వారా ఇప్పించాలని కోరారు. ఆర్టిజన్ కార్మికులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని వారి సమస్య పరిష్కరించాలని మహాసభలో విన్నవించారు.



## ఆలయంలో భక్తుల రద్దీ

మంగపేట, జనవరి 5, సూర్య(మేజర్ న్యూస్): రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధ గాంచిన మల్లూరు హేమాచల లక్ష్మీ నృసింహ స్వామిఆలయంఆదివారంభక్తులతోరద్దీగా మారింది. సెలవు దినం కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకుభక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిభక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారి మరియు ఆలయ విశిష్టతనుభక్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలని దర్నా



పర్వతగిరి (జనవరి 5 )సూర్య న్యూస్: వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్ లో కరెంటు షాక్ తో మృతి చెందిన మాసాని దిలీప్ కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందివ్వాలని ఏనుగల్లులో... వరంగల్–నెక్కొండ రహదారి పై స్థానికులు, దళిత సంఘాల నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు ఆదివారం దర్నా నిర్వహించారు. 11 కేవీ విద్యుత్ తీగ క్రిందికి వేలాడి ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగి మృతి చెందాడని ,విద్యుత్తు ఆఫీసర్ల పై చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘటనకు కారకులైన విద్యుత్ ఏఈని సస్పెండ్ చేసి దిలీప్ కుటుంబానికి రూ. 50 లక్షల నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. –బాధిత కుటుంబానికి పరామర్శ విద్యుత్తు షాక్తో మృతి చెందిన మాసాని దిలీప్ కుటుంబ సభ్యులను వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆదివారం పరామర్శించారు. మృతుని తండ్రి రవిని సంఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు.

## చైనా మాంజాలు విక్రయించవద్దు

చిట్యాల, జనవరి 5 మేజర్ న్యూస్: పతంగులకు ఉపయోగించే చైనా మాంజాలను విక్రయించవద్దని స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో చైనా మాంజాను విక్రయిస్తున్న షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో చైనా మాంజాల వలన ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారికి తగిలి ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి వాటిని విక్రయించవద్దన్నారు. కొన్ని షాపులలో లభించిన మాంజాను సీజ్ చేసి ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. చైనా మంజను ఇక నుంచి ఎవరైనా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# మృతుల కుటుంబాలను బొంపల్లి పరామర్శ




పర్వతగిరి (డిసెంబర్ 5 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల పరిధిలోని మాల్య తండ గ్రామంలో బానోతు మని అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ప్రగాఢ సానుభూతి బొంపెల్లి దేవేందర్ రావు మరియు జటోత్ శ్రీనివాస్ మరణించినా వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్యా శ్రీనివాస్ ఉపసర్పంచ్ బానోతు హము వార్డు మెంబర్లు నరసిహ భూక్యా సోమ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్యా పంతులు ,లాలు, ఈర్య ,లచ్చు సంతోష్ , వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు...

## ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి



హసన్పర్తి, జనవరి 05, మేజర్ న్యూస్ (సూర్య). మండలంలోని పేద వైశ్యుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తానని మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు వెలగందుల భీష్మనాదం అన్నారు. ఆదివారం హసన్పర్తి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆర్యవైశ్యుల సర్వసభ్య సమావేశం చెకిలం రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడు కొనిశెట్టి మునిందర్ ఆధ్వర్యంలో నూతన ఎన్నిక కమిటీ జరిగింది. అధ్యక్షులుగా వెలగందుల భీష్మనాదం, ప్రధాన కార్యదర్శిగా చిదర కరంచంద్, కోశాధికారిగా మంచిన శ్యాంసుందర్, ఉపాధ్యక్షులుగా గౌరిశెట్టి వెంకటేశ్వర్లు చిదర భాస్కర్, సహాయ కార్యదర్శిగా అనుగాం సతీష్, చిదర రఘు కార్యవర్గ సభ్యులుగా గౌరిశెట్టి విజయ్, కట్కూరి కిషోర్ లను ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా చకిలం రాజేశ్వరరావును ఎన్నుకున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని గౌరీశెట్టి కృష్ణమూర్తి, నాగమల్ల సుధీర్, అప్పని శంకర్, చేకిలం చంద్రశేఖర్, సంద్రు నాగేందర్, సన్డు నటరాజ్, తదితరులు పాల్గొని అభినందించారు

### వివేకనందుని జీవితంపై విద్యార్థులకు మండల స్థాయి పోటీ పరీక్ష



పర్వతగిరి (జనవరి 5 ) సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు స్వామి వివేకానంద జీవితం పై అవగాహన నేటి యువత ఎదుర్కొంటున్న విషయాల గురించి మరియు భారతజాతి కి నా హితవు పుస్తక ఆధారితంగా పోటీ పరీక్షను మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు శ్రీ రామకృష్ణ సేవా సమితి పర్వతగిరి శాఖ సమన్వయకర్త చిదురాల వేణుగోపాల్ పత్రిక ముఖంగా తెలిపారు. ఈ పోటీ పరీక్షలు ప్రతి స్కూల్ ఆవరణలోని ఎనిమిది తొమ్మిది పదవ తరగతిలో విద్యార్థులకు స్కూల్ స్థాయిలో నిర్వహించబడతాయి అందులో గెలుపొందిన ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయి పోటీలు ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిగా 2016 ద్వితీయ బహుమతి 1516లు తృతీయ బహుమతి 1116లను రంగనాథ చారిటబుల్ ఫౌండేషన్ హైదరాబాద్ మరియు రోటరీ క్లబ్ హైదరాబాద్ సహకారంతో ఇవ్వనున్నట్లు తెలిపారు కావున విద్యార్థులు విద్యార్థులు చేసుకోవాలని అన్నారు. కావున ఈ పోటీలు పాల్గొనేటువంటి విద్యార్థిని విద్యార్థులు 10 రూపాయలు చెల్లించి భారత జాతికి నా హితవు అనే పుస్తకాన్ని కొనుక్కోవాలని అన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం



మంగపేట, జనవరి 5, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో మణుగూరుకి చెందిన ఆప్టివిజన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హాస్పిటల్ వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 100 మందికి ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం మండల అధ్యక్షులు కటుకూరి సాంబశివరావు మాట్లాడుతూ ఆప్టివిజన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హాస్పిటల్ సహకారంతో క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఈ క్యాంపుని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగపేట వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం గౌరవ అధ్యక్షుడు జానపట్ల జయరాజు, ఉపాధ్యక్షులు స్నేహ కుమార్, ఆప్టివిజన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ హాస్పిటల్ నిర్వహకులు రవి కుమార్, డాక్టర్ సంజయ్ యాదవ్, స్టాఫ్ అన్వేష్ , దుర్గ ప్రసాద్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి



రేగొండ,జనవరి 05,మేజర్ న్యూస్ (సూర్య): వెంట్రుకలకు వేసుకునే రంగు తాగి ఆత్మహత్యకు యత్నించిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలంలోని భాగిర్తిపేటలో చోటు చేసుకుంది. ఎస్సై సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రేగొండ మండలంలోని భాగిర్తిపేట గ్రామానికి చెందిన బొక్క సునీత (45) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. మనస్తాపానికి గురై ఆ బాధను తట్టుకోలేక శనివారం వెంట్రుకలకు వేసుకునే రంగు పౌడర్ ను నీటిలో కలిపి తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అలరించిన ట్రస్మా క్రీడా పోటీలు



కాటారం జనవరి 05 మేజర్ న్యూస్ సూర్య:ట్రస్మా ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆదర్శ హైస్కూల్ లో నిర్వహిస్తున్న సబ్ డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు ఆదివారం అలరించాయి. కాటారం సబ్ డివిజన్ పరిధి లోని 18 ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా కబడ్డీ, ఖో ఖో పోటీలు రసవత్తరంగా జరిగాయి. జట్లు ఫైనల్ కు చేరుకోగా తుది పోరు సోమవారం జరుగనుంది విజేతలకు రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారి చేతుల మీదుగా సోమవారం బహుమతులు అందజేయడం జరుగుతుందని కాటారం ఏరియా కమిటీ అధ్యక్షుడు కొట్టే శ్రీశైలం తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా జనరల్ సెక్రటరీ సంపత్ రావు, ఉపాధ్యక్షుడు కార్తీక్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఏరియా కమిటీ కార్యదర్శి రాజబాబు, కోశాధికారి వెంకటేష్ గౌడ్, టస్మా జిల్లా కార్యవర్గ సభ్యులు మంజుల, శశి, ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో

# క్యాలెండర్ ఆవిష్కరణ

గీసుగొండ జనవరి 5 మేజర్ న్యూస్ (సూర్య): శివ మార్కండేయ పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ సంఘం కులపెద్దలు ఇంద్రనగర్ (గరీబ్ నగర్)లో ఆవిష్కరించారు.కార్యక్రమంలో అధ్యక్షులు మార్త రాజశేఖర్, ఉపాధ్యక్షులు కూరపాటి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి పత్తిపాక కృష్ణమూర్తి,సహాయ కార్యదర్శి మెండు రామకృష్ణ, కోశాధికారి మార్త కృష్ణ, సలహాదారులు ఆడెపు రేణు కుమార్,అక్కలదేవి సతీష్ కుమార్,కమిటీ సభ్యులు చెన్నబాలకోటి,మార్త రవి,అనుమాండ్ల మొగిలి, ఊరుగొండ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప కాలనీ శివాలయం నిర్మాణ కమిటీ ఎన్నిక

గణపురం రూరల్ జనవరి 05 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని సింగరేణి రామప్ప కాలనీలో నూతనంగా నిర్మించనున్న శివాలయానికి ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెలబోయిన సురేందర్, జనరల్ సెక్రటరీగా భైరబోయిన కొమురయ్య, ప్రధాన కమిటీ సభ్యులుగా మేక సిద్దయ్య ,భాస్కర్ రెడ్డి ఓరం లక్ష్మణ్ తండ్ర ముగిలి రేణికుంట్ల సమ్మయ్య కుందేళ్ళ మల్లయ్య, కోటేశ్వరరావు రమణారెడ్డి, కే శ్రీనివాసరావు, కోశాధికారులుగా మేక సిద్దయ్య తుమ్మ మురళి కే శ్రావణ్ కుమార్ శ్రీనివాస్ రెడ్డిలు ఎన్నికయ్యారు.

# ముస్లిం మైనార్టీ కమిటీ ఎన్నిక

## మండల అధ్యక్షునిగా ఎండి మహబూబ్ ఖాన్



నర్సింహుల పేట జనవరి 5 సూర్య మేజర్ న్యూస్: ముస్లిం మైనార్టీ కమిటీ ఎన్నిక మండల అధ్యక్షునిగా ఎండి మహబూబ్ ఖాన్. ఆదివారం మండల కేంద్రంలోని మజీద్ ఆవరణంలో నర్సింహుల పేట మండల ముస్లిం మైనార్టీ ఎన్నికలు నిర్వహించడం జరిగినది. అధ్యక్షులుగా ఎండి మహబూబ్ ఖాన్, ఉపాధ్యక్షులుగా అమీర్ పాషా, ప్రధాన కార్యదర్శిగా అన్వర్, కార్యదర్శిగా ఖదీర్ పాషా, అఫ్జల్, ఈ కార్యక్రమంలో జాఫర్, నయీమ్ పాషా, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు


## దరఖాస్తుల స్వీకరణ

చిట్యాల, జనవరి 5 మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మేకల రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో వంద సీట్లు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 9,10 విద్యార్థిని లకు హాస్టల్ సౌకర్యం ఉందని అన్నారు. దరఖాస్తులు ఈ నెల ఆరు ఫిబ్రవరి 28 వరకు ఆన్ లైన్ లో స్వీకరిస్తారు. బీసీ ఎస్సీ ఎస్టీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థిని విద్యార్థులకు 125 రూపాయల ఫీజు ఓసి విద్యార్థులకు 200 ఫీజు ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని గ్రామాల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రేగొండ,జనవరి 05, మేజర్ న్యూస్ (సూర్య): భాగిర్తిపేట,శ్యామ్ నగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయినట్లు రేగొండ ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. బాగిర్తిపేట,శ్యామ్ నగర్ రిజర్వు ఫారెస్ట్ ఏరియా సమీపంలో మృతదేహం కనబడినట్లు ఆదివారం సమాచారం అందింది. వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పురుషుడిగా గుర్తించారు. అతని వద్ద ఊరు, పేరుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడు 5.6 అడుగు ల ఎత్తు ఉండి నల్లని జుట్టు,నల్లని గడ్డం,మొలతాడు ధరించి ఉన్నాడని తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు రేగొండ పోలీస్ స్టేషన్లో గానీ, పిఎస్ 8712658144, ఎస్ఐ 8712658123 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.







# రెవెన్యూ అధికారుల తప్పిదాలపై
# సమగ్ర విచారణ జరిపించాలి



### మాజీ రెవెన్యూ సిబ్బంది,
### అతని ముఠా దళంతో ప్రాణహాని
### రక్షణ కల్పించాలని శాలపల్లి రైతుల వేడుకోలు

వేలేరు జనవరి 05 సూర్య న్యూస్ : వేలేరు మండల రెవెన్యూ అధికారుల తప్పిదాలపై పూర్తి సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని, మాజీ రెవెన్యూ సిబ్బంది అతని ముఠా దళంతో తమకు ప్రాణహాని ఉందని తనకు, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని బాధిత రైతు కూరపాటి రమేష్ డిమాండ్ చేశారు. వేలేరు మండలం శాలపల్లి గ్రామానికి చెందిన రైతు కూరపాటి రమేష్ తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ..... వేలేరుకు చెందిన మాజీ రెవెన్యూ సిబ్బంది మునిగడప సంపత్, అతని ముఠా దళం సభ్యులు కన్నెబొయిన సంపత్, తుటిక మోగిలిలతో తనకు తన కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని తమకు రక్షణ కల్పించాలని కోరారు.

తమకు తమ పూర్వీకుల నుండి వచ్చిన పట్టా భూములను రెవెన్యూ సిబ్బంది సంపత్ తన ముఠా దళంతో కలిసి తప్పుడు పత్రాలతో ఇతరులకు పట్టా చేసారని ఆరోపించారు. ఈ తప్పుడు పట్టాలను ఆర్టీఐ సహకారంతో బయటపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాని తనను చంపేందుకు సంపత్ ప్రయత్నిస్తూన్నాడని అన్నారు. ఈ విషయం పై రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



## నిరుద్యోగిని జీవనభృతికి
## జెడి ఫౌండేషన్ అండదండలు

పర్వతగిరి (జనవరి 5 )సూర్య న్యూస్ : అశోక్ కుటుంబానికి అండగా జేడి ఫౌండేషన్ ఉంటుందని హామీ.. పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన బుర్కి అశోక్ (30) 2013 సంవత్సరంలో ఆనారోగ్యంతో కుడికాలికి పుండు అవడంతో ఎన్ని హాస్పిటల్లో తిరిగినా ఫలితం లేక మోకాలు కింది వరకు కాలును తీసివేశారు అప్పటి నుండి ఇంటికే పరిమీతమైన అశోక్ ను తల్లితండ్రులు పోషిస్తున్నారు.ప్రస్తుతం వారి తల్లిదండ్రులు సోమయ్య-సోమమ్మ వృద్ధాప్యంలో ఉండటంతో పోషణ భారం అవుతుందని స్థానిక పరిచయస్తుల ద్వారా మాజీ సిబిఐ డైరెక్టర్ ఐపియస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్ళగా జేడీ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ కవిత రెడ్డి దృష్టికి ఉమ్మడి వరంగల్ జిల్లా జేడీ ఫౌండేషన్ కన్వీనర్ గుడెల్లి శివకుమార్ తిసుకొని వెళ్ళగా వారితో పాటు తదితరులు కల్లెడ గ్రామంలోని అశోక్ నివాసానికి వచ్చి ఆర్థిక పరిస్థితులపై ఆరా తీశారు.అశోక్ కిరాణా షాపు లేదా చేప్పుల షాపు కాని ఏర్పాటు చేపించి జీవనభృతి కోరకు సహకరించాలని కోరగా తప్పకుండా జేడీ ఫౌండేషన్ సహాయసహకారాలు ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో ప్రేస్ క్లబ్ మండల అధ్యక్షులు నాగరాజు,నాగుల రాజు,గూడ నరేందర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడమే లక్ష్యం

### పంట పొలాలకు సాగు నీరు విడుదల చేయాలని కోరిన ఉప్పుగల్ గ్రామ రైతులు
### వెంటనే ఘనపూర్ రిజర్వాయర్ నుండి నీటి విడుదలకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి
### దంస ఫిడర్ ఛానల్ కు రైతులతో కలిసి నీటిని విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు
### ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు



జఫర్ గడ్, జనవరి 5 మేజర్ న్యూస్ సూర్య: స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని చిట్ట చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించాలనే లక్ష్యం నిరంతరం కృషి చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జఫర్ గడ్ మండలం ఉప్పుగల్, నష్కల్, కునూరు, పామునూరు, కొనాయిచలం గ్రామాల రైతులు పంట పొలాలకు సాగు నీరు అందించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కడియం ఘనపూర్ రిజర్వాయర్ నుండి జఫర్ గడ్ మండలంలోని ఆయా ప్రాంతాల రైతులకు సాగు నీరు అందే విధంగా దంస ఫిడర్ ఛానల్ ద్వారా వెంటనే నీటిని విడుదల చేయాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. దింతో ఆదివారం ఆయా గ్రామాల రైతులతో కలిసి నీటిపారుదల శాఖ అధికారులు దంస ఫిడర్ ఛానల్ ద్వారా నీటిని విడుదల చేయడంతో ఆయా గ్రామాల రైతులు ఆనందం చేశారు. అడిగిన వెంటనే సాగు అందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని రిజర్వాయర్లు, దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటూ పనులు వేగవంతం చేసినట్లు వెల్లడించారు. కాలువల మారమ్మత్తు చేయడంతో పాటు అవసమైన పైప్ లైన్లు, పంపు హౌస్ ల నిర్మాణాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈ యాసంగి లోనే ప్రతీ ఎకరానికి సాగు అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గ ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్క ఏడాదిలోనే 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో సన్నాలు పండించిన రైతులకు 500రూపాయల బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో కూడా సన్నాలకు 500బోనస్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తోందని రానున్న రోజులలో మరిన్ని రైతు సంక్షేమ పథకాలు చేపట్టడానికి రైతులు సహకారం కావాలని కోరారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవినిలాంటిది సీఎంఆర్ఎఫ్

### మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, జనవరి5,మేజర్ న్యూస్(సూర్య):పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవినిలాంటిది ముఖ్యమంత్రి సహాయనిధి అని మాజీ ఉపముఖ్య మంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని రైతువేదికలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు 5 లక్షల 72 వేల విలువగల చెక్కులు అలాగే జఫర్ గడ్ మండలానికి చెందిన 14మందికి 5లక్షల 31వేల 500 రూపాయల విలువగల చెక్కులను, చిల్పూర్ మండలానికి చెందిన 6గురుకి 2లక్షల 01వేయి రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. మొత్తం మూడు మండలాలకు సంబందించిన మొత్తం 35మంది ముఖ్య





మంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13లక్షల 04వేల 500రూపాయల విలు వగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. అనరోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఎంతో మంది నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికి పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి,వైస్ ఛైర్మెన నూకల ఐలయ్య, ఎంపీడీవో విజయశ్రీ,డిప్యూటీ తహసిల్దార్ సంధ్యారాణి,మార్కెట్ డైరెక్టర్ మాచర్ల కుమారస్వామి, మాజీ సర్పంచ్ పోగుల సారంగపాని, మాజీ ఎంపీటీసీ బూర్ల లత శంకర్,గుర్రం రాజు,గన్ను నర్సింహులు,జిల్లా నాయకులు నీల గట్టయ్య, పోలేపెళ్ళి రంజిత్ రెడ్డి,గట్టు రమేష్,ఎడ్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల, డిసెంబర్ 0 5, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారంపరకాల పట్టణ కేంద్రంలోని మయూరి గార్డెన్లో రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి






మాట్లాడుతూకరాటే పోటీలకు నిర్వహిస్తున్న నిర్వాహకులను, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను అభినందించారు. విద్యార్థులకు విద్యతో పాటు వ్యాయా మం , ఆత్మ రక్షణ క్రీడల్లో ప్రవేశం ఎంతైనా అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని తెలిపారు.యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు,మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తల్లి,దండ్రుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వచ్చా

### డాక్టర్ పానుగంటి సుచరిత

గణపురం జనవరి 05 మేజర్ న్యూస్ సూర్య: తల్లిదండ్రులు పానుగంటి సంతోష్ కుమార్ .శిరీష,ల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి వచ్చానని డాక్టర్, పానుగంటి సుచరిత, అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నడిగోటి రాములు ఆధ్వర్యంలో డాక్టర్ సుచరిత ను సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుచరిత మాట్లాడుతూ నాన్న ఆర్ఎంపీ డాక్టర్ గా పనిచేస్తూ నన్ను చదివించాడని ఆయన స్ఫూర్తితో ఎంబిబిఎస్ పూర్తి చేసి గణపురం బుద్ధారం గ్రామాలలో డాక్టర్ గా పనిచేస్తున్నానన్నారు. తాను పనిచేస్తుంది నెల రోజులు కూడా కాలేదని తాను పేషెంట్ లను చూస్తుంటే వారు ఇచ్చే ఆదరణ అభిమానం మరిచిపోకుండా ఉందన్నారు. అందుకే ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ వృత్తిని ఎంచుకున్నట్లు ఆమె తెలిపారు. పేద ప్రజలకు సేవ చేయడంలో ఉన్న తృప్తి ఎందులో లేదన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ. వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ వారి ఆరోగ్య క్షేమాల్లో పాలు పంచుకుంటానన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో ప్రజలకు మరింత సేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి డాక్టర్లు లక్ష్మీనారాయణ. భాస్కర్. రమేష్. విద్యాసాగర్. ధనంజయ. జన్నయ్య. అన్వర్. కర్రు రఘు. శ్రీధర్. నగేష్. శంకర్. అజ్మత్. సంధ్య. రవీందర్. గౌస్. శివ. అంజి. సాంబశివుడు. యాకూబ్. తదితరులు పాల్గొన్నారు.

# చిర్ర యాదగిరి జ్ఞాపకార్థంగా గ్రామానికి స్మశాన వాటిక అంకితం

### గ్రామ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాం-చిర్ర బ్రదర్స్



నెల్లికుదురు జనవరి 5 మేజర్ న్యూస్(సూర్య) గ్రామ ప్రజల అభివృద్ధి కోసంగతంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని భవిష్యత్తులో కూడా నిరంతరం కృషి చేస్తామనిచిర్ర బ్రదర్స్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ యాకాంతం గౌడ్,వెంకట్ గౌడ్ అన్నారు.ఆదివారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో చిర్ర బ్రదర్స్ తండ్రి యాదగిరి స్మరకార్ధంగాసొంత ఖర్చులతో స్మశాన వాటిక నిర్మించి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఈ గ్రామానికిప్రభుత్వం స్మశాన వాటిక ఏర్పాటు చేసిందనిఊరికి చివరగా ఒకవైపు ఉండడంతోప్రజలుదూరంగాఉండిరాలేకపోతున్నారని గ్రామ ప్రజలు చాలామంది తమ దృష్టికి తేవడంతోమా సొంత ఖర్చులతోనిర్మించి ఇవ్వడం జరిగిందని అన్నారు.పేద ప్రజల అభివృద్ధి కోసం విద్యార్థులభవిష్యత్తు కోసం వృద్ధుల అవసరాల నిమిత్తం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని,గ్రామ అభివృద్ధికోసం ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని,భవిష్యత్తులో ఇంకా కొన్ని కార్యక్రమాలుచేయాల్సి ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య,మురళి,బొల్లు అశోక్,తాళ్ల మహిపాల్ రెడ్డి,సింగారపు రాకేష్,పెరుమాండ్ల సుమన్,బొల్లు రమణ,ఎస్.కె అజీమ్,చారీ ఉమేష్,తాళ్ల పెద్ద ప్రభాకర్,పిఎసిఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య,పెరుమాండ్ల శ్రీనివాస్,శ్రీధర్,లింగమూర్తి,నలమాస సుధాకర్,తాళ్ల రాంరెడ్డి,ఏర్పుల ప్రభాకర్,సమ్మిరెడ్డి,ఉప్పలయ్య,రాములు,వీరభద్రం,జెల్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నర్సంపేట, జనవరి 5,మేజర్ న్యూస్ (సూర్య):నల్లబెల్లి మండల కేంద్రంలో నల్లబెల్లి మండల రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ చేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన మల్లాడి జయపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి అందరు కలిసి ఆర్థికంగా ఎదగాలని, నిరుపేద రెడ్డి బంధువులకు ఎల్లప్పుడూ అండగా ఈ కమిటీ ఉంటుందని అన్నారు. తనతో పాటు కార్యదర్శిగా ఇట్టే కృష్ణా రెడ్డి, కోశాధికారి గా సంకపల్లి రామచంద్రారెడ్డి, గౌరవ అద్యక్షుడు గా చార్ల శివారెడ్డి మరియు కమిటీ సభ్యుల ఎన్నికకు సహకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి



**- డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ**

**- రాష్ట్ర నాయకులు పెదవంగర ఎంఈఓ బుధారపు శ్రీనివాస్**

తొర్రూర్ జనవరి05 (సూర్య మేజర్ న్యూస్): మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లాపరిషత్ పాఠశాలలో డెమోక్రాటిక్ ఉపాధ్యాయు ఫెడరేషన్ (డి టి ఎఫ్) క్యాలెండర్ ను ఆవిష్కరణ జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు పెద్దవంగర ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ హాజరై,క్యాలండర్ ను ఆవిష్కరించారు,తదనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్నిఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులు వాటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

డీటీఫ్ కార్యకర్తలు వృత్తిపరంగా ఖచ్చితంగా విధులు నిర్వహిస్తారని తెలిపారు.పి ఆర్ సి కమిటీ ని తెప్పించి అమలు చేయాలని తెలిపారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి దర్గయ్య, దేవదాస్,రవీందర్, కుమారస్వామి,కృష్ణ, శ్రీనివాసరెడ్డి, వెంకటాచారి, కరుణాకర్ , మోమిన్అలీ, బుచ్చి రాములు, రామచంద్రు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుకు కమీషన్ ను ఏర్పాటు చేయాలి



కేసముద్రం,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మండల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ అధ్యక్షతన ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులందరికీ నివాస స్థలాలను కేటాయిం చాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఫించన్ మంజూరు చేయాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే కమీషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశం తీర్మాణాలు...తెగబడి కొట్లాడి తెలంగా ణను సాధించు కున్నాక కెసిఆర్ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కళాకారుల పేరుతో కేవలం 350 మందికే కొలువులు ఇచ్చారే తప్పా మెజారిటీ పోరాటయోధులను మరిచిపోయారని,తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేసారు.ఉద్య మంలో పాల్గొనని వారిని అధికారంలోకి తీసుకొని అందలాలు ఎక్కించారని విమర్శించారు.భారత స్వాతంత్ర్య పోరాట సమరయోధులను గుర్తించి, గౌరవించి సమరయోధుల పెన్షన్ ను ఇచ్చారని,అంతేగాక గతంలో ఇదే గడ్డమీద జరిగిన తెలంగాణ ప్రజల సాయుధ పోరాట యోధులను గుర్తించటం సైతం జరిగింది కాని 1969లో మొదలై 2014 వరకు సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన వారిని పోరాటయోధులుగా నేటికీ గుర్తించకపోవడం విచారకరం అన్నారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాగ్ధానాలు, ఎన్నికల మేనిఫెస్టో అంశాల ప్రకారం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ఒక కమిటీని నియమించి తద్వారా ఉద్యమ కారులను గుర్తించాలని, గౌరవప్రదంగా గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో నష్టపోయిన వారికి, ఇతర కళాకారులకు కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ఉద్యమ కారుల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని రౌండ్ టేబుల్ సమావేశం నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉద్యమకారులను గుర్తించడంలోనే తెలంగాణ అభివృద్ధి ఇమిడి ఉందని నొక్కి చెప్పారు.ఈ సమావేశంలో ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక కన్వీనర్ సోమ రామ్మూర్తి, భారత్ బచావో జాతీయ కమిటీ సభ్యులు జైసింగ్ రాథోడ్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం సదానందం,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రునాయక్, తాజా మాజీ సర్పంచులు భట్టు శ్రీనివాస్, శ్రీరామోజు మహేశ్వరాచారి, ఉద్యమకారుల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కర్పూరపు మురళి, మహమ్మద్ అంకూస్, ఏల్పుగొండ మధుకర్, ఒర్రె యాకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి,సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, గాండ్ల మలేందర్, మందుల పరశు రాములు,షేక్ ఇమామ్,ఫైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

# కేసముద్రంలో " మస్త్ మజా"





కేసముద్రం,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం దూరదర్శన్ (డిడి యాదగిరి) వారి ఆధ్వర్యంలో 'మస్త్ మజా! కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక హరిహర గార్డెన్లో జరిగిన కార్యక్రమం.. ఉదయం నుంచి రాత్రి వరకు ఆటలు, పాటలు, నృత్యాలు, వివిధ కళారూపాలు - ఆకట్టు కుంది. శ్రీలక్ష్మి గణపతి కిట్టి క్వీన్స్ ఆధ్వర్యంలో బలే బలే బంతి, చల్లచల్లని ఐస్క్రీమ్ ఎత్తర జెండా, చాటలో బంతి,ఫైండింగ్ నంబర్స్, పాటలు, కోలాటాలు డ్యాన్సులు తదితర కార్యక్రమాలలో 50 మంది మహిళలు పాల్గొని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కిట్టి క్వీన్స్ ప్రతినిధులు శ్రీరాం సుమలత, రాయబారపు కోమలత, దూరదర్శన్ కార్యక్రమ నిర్వాహకులు ముందురీర్ గీత, గుండు- శ్రీనివాస్,యాంకర్ శైలేష్, కె.కృష్ణ మూర్తి ,మురళి , వంశీ, ఉదయ కుమారి, శ్రీనివాస్,అహ్మద్, రాజేంద్ర ప్రసాద్,గనె పావని,గనె యాదగిరి,మహిళలు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారీ వ్యవస్థకు మందు మార్క్సిజమే




### మార్క్సిస్టు అధ్యయన వేత్త నేదునూరి రాజమౌళి

హనుమకొండ ప్రతినిధి, జనవరి 05, మేజర్ న్యూస్ సూర్య:భారతదేశంలో పెట్టుబడిదారీ వర్గానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం నాయకత్వన జరిగే విప్లవ పోరాటం విజయవంతమై పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చి సమ సమాజాన్ని సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం మార్క్సిజం కే సాధ్యమని మార్క్సిస్టు అధ్యయన వేత్త నేదునూరి రాజమౌళి తెలిపారు. ఆదివారం రోజున హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ కార్యాలయంలో హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రే బిక్షపతి అధ్యక్షతన రాజకీయ అధ్యయన తరగతులు జరిగాయి. ఈ శిక్షణా తరగతులకు నేదునూరి రాజమౌళి బోధకునిగా హాజరై మార్క్సిజం యొక్క విశిష్టత పై మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం రైతాంగ మద్దతుతో పెట్టుబడిదారీ వ్యవస్థలో దోపిడికి గురికాబడే చిన్న మధ్య తరగతి వ్యాపార ఉద్యోగ వర్గాల బుద్ధి జీవుల మద్దతుతో కార్మిక వర్గ నియంతృత్వ రాజ్యం నెలకొల్పడం అనివార్యమని అన్నారు ఇటీవల ప్రపంచంలోని నేపాల్ శ్రీలంక జింబాబ్వే మెక్సికో లాంటి దేశాలలో వామపక్ష పార్టీలు అధికారంలోకి వచ్చాయని వాటి స్ఫూర్తితో భారతదేశంలో వామపక్ష లౌకిక కూటమి బలోపేతమై పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోయడం అనివార్యమన్నారు మార్క్సిస్టు సిద్ధాంత పునాదిపై కమ్యూనిస్టు ఉద్యమం నిర్మాణమై ప్రజలలో మూఢనమ్మకాలను నిర్మూలించి శాస్త్రీయ సోషలిజం ఆలోచనలను పెంచాలని ఉద్బోధించారు. ప్రపంచాన్ని మార్చిన మహత్తర సిద్ధాంతం మార్క్సిజమని పేర్కొన్నారు. ఈ సిద్ధాంతం 1949లో చైనా విప్లవం 1959లో క్యూబా విప్లవం వియత్నాంలో విప్లవాలను 1917లో నాటి రష్యా విప్లవం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమాన్ని పరుగులు పెట్టించాయన్నారు శ్రమ దోపిడీ పీడన వివక్షత రాజ్య హింస అంతమయ్యే వరకు వర్గ పోరాటాలు వర్ధిల్లుతాయన్నారు. ఈ శిక్షణ తరగతులలో నేదునూరి జ్యోతి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి మధ్యలో ఎల్ఐసి ఏఐటిసి అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సారంగపాణి, జక్కు రాజు గౌడ్, యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మాలోత్ శంకర్, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రాసమల్ల దీన తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీల అమలుకు కమీషన్ ను ఏర్పాటు చేయాలి



కేసముద్రం,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మండల ఫోరం అధ్యక్షులు చాగంటి కిషన్ అధ్యక్షతన ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమకారులందరికీ నివాస స్థలాలను కేటాయించాలని,గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఫించన్ మంజూరు చేయాలని, సమస్యల పరిష్కారానికి వెంటనే కమీషన్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రౌండ్ టేబుల్ సమావేశం తీర్మాణాలు...తెగబడి కొట్లాడి తెలంగా ణను సాధించు కున్నాక కెసిఆర్ ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కళాకారుల పేరుతో కేవలం 350 మందికే కొలువులు ఇచ్చారే తప్పా మెజారిటీ పోరాటయోధులను మరిచిపోయారని,తీవ్ర నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేసారు.ఉద్య మంలో పాల్గొనని వారిని అధికారంలోకి తీసుకొని అందలాలు ఎక్కించారని విమర్శించారు.భారత స్వాతంత్ర్య పోరాట సమరయోధులను గుర్తించి, గౌరవించి సమరయోధుల పెన్షన్ ను ఇచ్చారని,అంతేగాక గతంలో ఇదే గడ్డమీద జరిగిన తెలంగాణ ప్రజల సాయుధ పోరాట యోధులను గుర్తించటం సైతం జరిగింది కాని 1969లో మొదలై 2014 వరకు సాగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేసిన వారిని పోరాటయోధులుగా నేటికీ గుర్తించకపోవడం విచారకరం అన్నారు. 2023 ఎన్నికల సమయంలో కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వాగ్ధానాలు, ఎన్నికల మేనిఫెస్టో అంశాల ప్రకారం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని గుర్తించేందుకు ఒక కమిటీని నియమించి తద్వారా ఉద్యమ కారులను గుర్తించాలని, గౌరవప్రదంగా గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో నష్టపోయిన వారికి, ఇతర కళాకారులకు కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించాలని ఉద్యమ కారుల కోసం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని రౌండ్ టేబుల్ సమావేశం నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉద్యమకారులను గుర్తించడంలోనే తెలంగాణ అభివృద్ధి ఇమిడి ఉందని నొక్కి చెప్పారు.ఈ సమావేశంలో ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక కన్వీనర్ సోమ రామ్మూర్తి, భారత్ బచావో జాతీయ కమిటీ సభ్యులు జైసింగ్ రాథోడ్, సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం సదానందం,టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రునాయక్, తాజా మాజీ సర్పంచులు భట్టు శ్రీనివాస్, శ్రీరామోజు మహేశ్వరాచారి, ఉద్యమకారుల ఫోరం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, విద్యార్థి, యువజన జెఏసి పూర్వ కన్వీనర్ దండు శ్రీనివాస్, కర్పూరపు మురళి, మహమ్మద్ అంకూస్, ఏల్పుగొండ మధుకర్, ఒర్రె యాకన్న, చిట్యాల వీరన్న, బాలు మోహన్, వేం నరసింహారెడ్డి,సోమారపు వెంకటయ్య, జనిగల పరమేశ్వర్, గాండ్ల మలేందర్, మందుల పరశురాములు,షేక్ ఇమామ్,ఫైండ్ల యాకయ్య పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

- వ్యక్తిగత దరఖాస్తులతో తరలిరావాలి!

- అలవాల వీరయ్య



మరిపెడ,జనవరి 05,మేజర్ న్యూస్(సూర్య):ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనవరి 7న తహసిల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు లబ్ధిదారులు వ్యక్తిగత దరఖాస్తులతో తరలిరావాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య పిలుపునిచ్చారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఐ (ఎం) జనరల్ బాడీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అలవాల వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 48 గ్రామపంచాయతీలల్లో 20 గ్రామాలలో మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు వార్డులలో సిపిఐ(ఎం) బృందం 8 టీంల ద్వారా సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఈ సర్వేలో కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చినట్లు వాటి వివరాలను ఆయన వెల్లడించారు.మండలంలో వీరారం,ఉల్లెపల్లి,తాళ్ల ఉకల్,తదితర గ్రామాలలో దళితుల కు పట్టాలు ఇచ్చారు కానీ అట్టి భూమి ఎక్కడుందో ఇంతవరకు ప్రభుత్వాలు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారంతా వ్యక్తిగత దరఖాస్తులతో తాహసిల్దార్ కార్యాలయం ముందుకు ధర్నాకు రావాలని ఆయన దళితులకు పిలుపునిచ్చారు. అంతేగాక ప్రజాపాలన లో ప్రజలు గ్యాస్,విద్యుత్తు, ఆసరా పింఛన్లు,కౌలు రైతులు,తదితర సమస్యలపై ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకొని సంవత్సరం పూర్తయిందని తెలిపారు.కానీ ఇందులో తండాలలో ఎస్సీ ఎస్టీ బీసీ అట్టడుగు వర్గాల ప్రజలకు ఇంకా కొంతమందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు కావడం లేదన్నారు.విద్యుత్ అధికారులకు, గ్యాస్ ఏజెన్సీల వద్ద ఫిర్యాదు చేసిన అధికారులకు,ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. మున్సిపాలిటీ పరిధిలోని మైనార్టీ కాలనీ,బొత్తల తండ,కుణ్య తండా, మందుల కాలనీ, ఇందిరానగర్, తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తేలింది అన్నారు. నీళ్లు వచ్చిన పైపులు లీకేజీలు బురద నీరు వస్తుందని పేర్కొన్నారు. పట్టణ నడిబొడ్డున సెంటర్ లైట్లు సక్రమంగా వెలగటం లేదని ఈ లైట్లు పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్న ప్రయోజనం లేదన్నారు. మండలంలో గ్రామపంచాయతీలకు నిధులు లేక పంచాయతీ కార్య దర్శులు విద్యుత్తు లైట్లు వెలిగించలేక చేతులు ఎత్తేసారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతగానో ఎదురు చూసామన్నారు.అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు జరుగుతున్నప్పటికీ అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇండ్లు ఇవ్వాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. దివ్యాంగులకు ఇటీవల కాలంలో సదరం సర్టిఫికెట్ పేరుతో పర్సంటేజీలు తగ్గిస్తున్నారని వికలాంగులకు పింఛన్లు రాకుండా ఆగిపోయినట్లు వారు మాకు ఆవేదన వినిపించాయన్నారు.దీని ఫలితంగా పింఛని రాని పరిస్థితి వికలాంగులకు ఉందని వారంతా వ్యక్తిగత దరఖాస్తులతో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు రావటానికి సిద్ధంగా ఉన్నారని వారంతా రావాలని వారికి విజ్ఞప్తి చేశారు.కౌలు రైతులను ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి గత అనేక సందర్భాల్లో చెప్పారని నిన్నటి క్యాబినెట్ సమావేశంలో కౌలు రైతుల సమస్య చర్చించకపోవడం శోచనీయమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. లేనియెడల ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య,మండల కమిటీ నాయకులు జిన్న లచ్చన్న, కొండ ఉప్పలయ్య,ప్రజా సంఘాల నాయకులు నవిలే వెంకన్న,వడ్లకొండ ఉప్పలయ్య,అనపర్తి ఉపేందర్, తదితరులు ఉన్నారు.

# కర్తవ్య బోధనాస్త్రం భగవద్గీత, ఎమ్మెల్యేకు భగవద్గీత బహుకరణ,క్యాలెండర్ ఆవిష్కరణ



### ఈకొత్త సంవత్సరంలో మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### శంతన్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి

మహబూబాబాద్ టౌన్, జనవరి 05, మేజర్ న్యూస్(సూర్య):కర్తవ్య బోధనాస్త్రం భగవద్గీత అని కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా మురళీ నాయక్ కు భగవద్గీతను బహుకరించారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ భగవద్గీత ఉపనిషత్తుల సారమని, గీతా పఠనం లక్ష్యసాధనకు, పాపహరణకు మార్గమని అన్నారు. ఎమ్మెల్యేగా తన నియోజకవర్గ అభివృద్ధికోసం మురళీనాయక్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వైద్యునిగా మనుషులను బాగుచేసిన మురళి నాయక్ వ్యవస్థలో ఉన్న అవినీతిపై యుద్ధం ప్రకటించి పేదప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని కౌరవసైన్యానికి కునుకులేకుండా పోయిందని ఎద్దేవాచేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టనష్టాలను తీరుస్తున్న గొప్ప నాయకుడు మురళీ నాయక్ అని కొనియాడారు. నిరంతర ప్రజాసేవకుడైన మురళీ నాయక్ కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఈప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. భగవద్గీత పఠనంతో అసురులను జయిస్తూ రాజ్యాభివృద్ధి, ప్రజల ఉన్నతిని పెంచే ఆత్మస్థైర్యం సిద్ధిస్తుందన్నారు. స్వపక్షంలోనూ, విపక్షంలోనూ ఉన్న శత్రుమూకలను చీల్చిచండాడే గొప్పశక్తికి గీత గీటురాయన్నారు. మంచిమనస్సున్న మురళీ నాయక్ కు మానుకోటను బంగారుకోటగా తీర్చిదిద్దే సంకల్పానికి ఆ కృష్ణభగవానుడు అండగానిలిచి ఆదేవదేవుని ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలని ప్రార్థించారు. మురళీ నాయక్ చేస్తున్న సేవలు, అభివృద్ధి ఎప్పటికీ విరాజిల్లుతాయని అన్నారు. అనంతరం మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రజలు నాకిచ్చిన బాధ్యతను ఎన్ని ఆటంకాలు ఎదురైనా నెరవేరుస్తానన్నారు. నా ఆశ, ఆశయం, నాజీవితం బడుగుబలహీనవర్గాల అభివృద్ధికే అంకితమన్నారు. నాకోసం కష్టపడ్డ ప్రతిఒక్కరికి సరైన న్యాయం చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్ అసిఫ్, గండ్రాతి మల్లేష్, గోనె శ్యామ్ రావు, కొండి సాయికిరణ్ నేత, గుంజె హన్మంతు, బొమ్మరాజు కుమారస్వామి, రామిశెట్టి ఉప్పలయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ లెక్చరర్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, జనవరి 5, మేజర్ న్యూస్ ( సూర్య):ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలిటెక్నిక్ లెక్చరర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. ఈ సందర్భంగా పాలిటెక్నిక్ లెక్చర్ అసోసియేషన్ అధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్ స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రజా ప్రభుత్వంలో పాలిటెక్నిక్ కళాశాలను నర్సంపేటకు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.తదనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ అసోసియేషన్ యొక్క చొరవను అభినందించి, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇవ్వడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో సాంకేతిక విద్య ప్రాధాన్యతను గుర్తిస్తామని. నర్సంపేటలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల స్థాపన నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల పెంపు, మరియు ప్రాంతీయ సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రధాన పాత్ర తప్పక పోషిస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ సభకు బైక్ ర్యాలీతో తరలిన పరకాల కాంగ్రెస్ శ్రేణులు

### బైక్ ర్యాలీని ప్రారంభించిన మండల అధ్యక్షులు కట్కూరి



పరకాల రూరల్ జనవరి 5 మేజర్ న్యూస్: పరకాల నియోజకవర్గం మొగిలిచర్ల. గొర్రెకుంట. విశ్వనాధపురం .గ్రామాలలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరవుతున్న నేపథ్యంలో పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు 200 బైకులతో బైక్ ర్యాలీ తో బయలుదేరడం జరిగింది . బైక్ ర్యాలీని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బూతు నాయకులు పలు గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బి వి పి ఆధ్వర్యంలో

## పవర్ స్ప్రేర్ల పంపిణీ




హసన్పర్తి, జనవరి 05, మేజర్ న్యూస్ (సూర్య). భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గీసుకొండ మండలం కొమ్మాల గ్రామంలో రైతులకు పవర్ స్ప్రేర్లను పంపిణీ చేశారు. అధమ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో స్థానిక లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విష్ణు ప్రియ గార్డెన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పి వి పి ఉపాధ్యక్షుడు చంచల్ అగర్వాల్ అధ్యక్షత వహించారు. గో ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. అనంతరం డివిపి కార్యదర్శి కె సత్యనారాయణ మాట్లాడుతూ.. సమాజంలో వివిధ వర్గాల వారికి తాము తోడ్పాటు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుపేద రైతు కుటుంబాలకు ఆసరాగా ఉండేందుకు పవర్ స్ప్రే లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రసాయనాలు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పంటలు పండించాలని సూచించారు. మండలం లోని అనంతారం, విశ్వనాధపురం కొమ్మాల, ఎల్కుర్తి, గీసుకొండ గ్రామాలకు చెందిన రైతులను ఐదుగురిని గ్రూపులుగా ఏర్పాటు చేసి 35 మంది రైతులకు పవర్ స్ప్రేయర్లను అందించినట్లు కన్వీనర్ వి. రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బివిపి సభ్యులు వివేకానంద ప్రసాద్, జైపాల్ రెడ్డి, దామోదర్, స్థానికులు హనుమంతరావు, మరిపూడి శ్రీనివాస్, నిమ్మగడ్డ జాన్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులపై పట్టింపు లేని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు







### నూతన విదేశీ కంపెనీలతో

### దేశీయ కార్మికులకు గడ్డు పరిస్థితులలో ఉపాధి

కేసముద్రం,డిసెంబర్ 5, మేజర్ న్యూస్ (సూర్య):అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఏఐసిటియు) తెలంగాణ రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడీ సమావేశం మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం అంబేద్కర్ సెంటర్ నుండి అభ్యుదయ రైతు సంఘం ఫంక్షన్ హాల్ వరకు ఏఐసిటియు జాతీయ గౌరవాధ్యక్షులు కామ్రేడు నర్ర ప్రతాప్ ప్రదర్శన ను జెండా ఊపి ప్రారంభించారు.కార్మికులు ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ నుండి మార్కెట్ ద్వారా అభ్యు దయ రైతు సంఘం భవన్ వచ్చి ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ఏఐసిటియు రాష్ట్ర నాయకులు జి శివాని సుంచా జగదీష్ ఎమ్మెస్ రావు కర్ర దానయ్య సదానందం అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ముందుగా ఇటీవల అనారోగ్య కారణాల చేత అమరులైనటువంటి మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తుడుం అనిల్ మాట్లా డుతూ శ్రామిక వర్గం కొట్లాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మార్చి కార్పొరేటు అనుకూల శ్రామిక వర్గానికి వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడులను తెచ్చి ఎనిమిది గంటల పని దినాలు కనుమరుగు అయ్యేవిధంగా కంపెనీ యజమానులు చెప్పిందే వేదంగా కార్మికులను తమ ఇష్టానుసారంగా పనిలో పెట్టుకోవడం,తీసివేయడం చేస్తున్నారని దీనివలన ఉద్యోగ భద్రత శాశ్వత ఉపాధి సామాజిక భద్రత సమ్మె పనిగంటలు కనీస వేతనాలు కనుమరుగై కార్మికులు రోడ్డున పడుతు న్నారని, తత్ఫలితంగా సంఘటిత రంగంలో ఉన్న కార్మికుల సంఖ్య 3.5 శాతం తగ్గుతున్నదని కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ అసంఘటితరంగా కార్మికుల జీవన పరిస్థితి దుర్భరంగా మారుతు న్నదని ప్రభుత్వ రంగ పరిశ్రమలు వేలాదిగా మూతపడినాయని 2024 సంవత్సరంలో 9 కొత్త విదేశీ కంపెనీలు వచ్చా యని దీనివలన దేశీయ కార్మికులకు ఉపాధి లేక గడ్డు పరిస్థితులు ఎదు ర్కొనే పరిస్థితి ఉందని కేంద్ర ప్రభుత్వ విధానాల ను విమర్శించారు.ఎం సిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాధగోని రవి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ,ఆర్టీసీ పై నూతన ఆర్థిక విధానాల ప్రభావం నూతన సవరణ చట్టాల ప్రభావం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు సంస్కరణ నేపథ్యంలో సింగరేణి కార్మికుల సమస్యలు సింగరేణి కారుణ్య నియామక ఉద్యోగాలు అసంఘటిత కార్మికుల సమస్యలు వలన కార్మికుల సమస్యలు అనేక రంగాలలో పనిచేస్తున్న టువంటి కార్మికుల పరిస్థితులు రోజురోజుకు దిగజారడమే కాకుండా కనీస ఉద్యోగం ఎప్పుడూ ఊడిపోతుందో అనే భయం సమాన పనికి సమాన వేతనం లభించకపోవడం మహిళా కార్మికులకు కనీస భద్రత కార్మిక చట్టాలు అమలు కావడం లేదని వీటి అన్నిటి హక్కుల కోసం కార్మికులు సంఘటితంగా ప్రజా ఉద్యమాలు నిర్మించి తమ హక్కులను కాపాడు కోవాలని సమస్త కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కుంభం సుకన్య, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కంచ వెంకన్న, ఏఐసిటియు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెద్దారపు రమేష్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోనె కుమారస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రెడ్డి అమ్సారెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మైదం శెట్టి రమేష్,ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సిరిబొమ్మల భాస్కర్, కూతురు ఇంద్రారెడ్డి,మంద భద్రయ్య ,ఎండి మాషుకు, జిల్లా నాయకులు నూకల ఉపేందర్, వేల్పుల వెంకన్న, అనుమాల రమేష్, ధరావత్ రమేష్, తోపాటు వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం జిల్లా యువజన విభాగాన్ని ఏర్పాటు చేయాలి ఎమ్మెల్యే నాయిని



కాజీపేట డిసెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య)కాజిపేట మండలం మడికొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. వరంగల్ జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన రెడ్డి సంక్షేమ సంఘం సర్వ సభ్య సమావేశం లో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి రెడ్డి సంఘం సభ్యులందరితో కలిసి నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అందరి ఆశీర్వాదంతో నేను ఎం.ఎల్.ఏ. గా గెలుపొందాను. నన్ను ఎం.ఎల్.ఏ. గా గెలిపించిన మీ అందరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. రెడ్డి సంఘం యువజన విభాగం కూడా ఒకటి మరొకటి మహిళా విభాగం ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రతి మూడు నెలలకొకసారి కాకుండా నెలకొకసారి మన సంఘం మీటింగ్ ఏర్పాటు చేసి సంఘం అభివృద్ధికి ఏమైనా సలహాలు సూచనలు ఉంటె తెలియ చేయాలి. కొన్ని చోట్ల మన రెడ్డి సంఘం ఉన్నదని కూడా తెలవదు మరియు కొన్ని చోట్ల సభ్యత్వాలు లేవు. కావున, కమిటీ సభ్యులు ఈ విషయాన్నీ పరిగానలోనికి తీసుకొని యువజన విభాగాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులు హనుమా రెడ్డి, చాడ సునీల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పద్మనాభ రెడ్డి, వసుంధర, సత్యనారాయణ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సంపత్ రెడ్డి, వరద రెడ్డి, తిరుమల రెడ్డి, సీతారాం రెడ్డి, రాం గోపాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, కన్నా రెడ్డి, వీరా రెడ్డి, సుధీర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాయిని అమరేందర్ రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి, పల్లె రాహుల్ రెడ్డి పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



### సిపిఎం పార్టీ నాయకులు గంధసిరి శ్రీనివాస్

కురవి జనవరి 5 మేజర్ న్యూస్ (సూర్య ):పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్ అన్నారు.. బుధవారం కురవి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కురవి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చింది వాటిని తక్షణమే అమలు చేయాలని అయన అన్నారు. రైతు రుణమాఫీ క్షేత్రస్థాయిలో జరగలేదని అయన అన్నారు. ఆటో కార్మికుల సమస్యలు, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జనవరి 7వ తారీఖున జరగబోయే ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం పార్టీ కురవి గ్రామ కార్యదర్శి కట్ట కృష్ణయ్య, నాయకులు గంధసిరి జ్యోతిబసు,కొలిపాక వీరేందర్ నిమ్మశెట్టి మురళి, బానోత్ బాలు తదితరులు పాల్గొన్నారు..

## నేడు దంతాలపల్లి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

దంతాలపల్లి జనవరి05(సూర్యమేజర్ న్యూస్) మండల కేంద్రంలో నేడు సోమవారం దంతాలపల్లి మండల%శీ% లో డోర్నకల్ శాసనసభ్యులు%ఉ% ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ పర్యటించానున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు,పి ఏ సి యస్ వైస్ ఛైర్మెన్ బట్టునాయక్కావున మండలంలోని జిల్లా నాయకులు,మండల నాయకులు,అనుభంద సంఘాల నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,యువజన నాయకులు,బి ఎల్ ఏ లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనగలరు.పర్యటన వివరాలు:ఉదయం 10:30 ని,, దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఏడాదికి రైతులకి 12000/- రూపాయలు పెట్టుబడి సాయంగా రైతు భరోసా పథకం ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి గారికి పాలభిషేకం చేయడం ఉదయం11:00 ని,, రైతు వేదిక నందు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమం కలదు కావున ప్రజలు హాజరు కాగలరని తెలీయా జేశారు

## చర్లపల్లి గ్రామంలో ఐదు జిల్లాల క్రికెట్ క్రీడోత్సవాలు ప్రారంభం

### క్రీడాకారులకు సొంత ఖర్చుతో టీషర్ట్స్ పంపిణీ చేసిన. మాజీ సర్పంచ్ చాడ








పరకాల రూరల్ జనవరి 5 మేజర్ న్యూస్: నడి కూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఐదు జిల్లాల స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి హాజరై క్రికెట్ క్రీడాకారులకు టీ షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చాడా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ క్రికెట్ క్రీడోత్సవాలలో చర్లపల్లి గ్రామానికి చెందిన యువత మొదటి బహుమతి పొందాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ క్రీడోత్సవాలలో 45 టీంలు పాల్గొనడం జరిగిందని తెలిపారు. క్రికెట్ క్రీడలు ప్రతిరోజు మూడు టీం లు ఆడడం జరుగుతుందని చర్లపల్లి గ్రామంలో 15 రోజులు క్రికెట్ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మ్యాచ్ కి 10 ఓవర్లు కేటాయించడం జరిగిందని తెలియజేశారు. గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 20.000 రెండవ బహుమతిగా 10,000 మ్యాన్ అఫ్ ది మ్యాచ్ విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి గ్రామ పెద్దలు నందికొండ బుచ్చిరెడ్డి. ముస్క దేవేందర్. బండి కరుణాకర్. దూడే అనిల్ మరియు ముదిరాజ్ కాలనీ యువకులు గ్రామంలో ఉన్న వివిధ సంఘాల యూత్ సభ్యులు పాల్గొన్నారు ..

## ఆయిల్ పామ్ సాగు తెలంగాణ రైతుల అభివృద్ధికి అద్భుత అవకాశం-తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి



కాజీపేట డిసెంబర్ 05 మేజర్ న్యూస్ (సూర్య) ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జంగ్గా రాఘవరెడ్డి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆయిల్ పామ్ హబ్ ఖమ్మం జిల్లా రైతుల అనుభవాలతో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పెంచాలిలని. ఆయిల్ ఫెడ్ సిబ్బంది తో సమీక్షా సమావేశంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆదేశం. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రెండు రోజులు గా తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి ఆయిల్ సిబ్బంది తో కలిసి పర్యటించారు. ఖమ్మం జిల్లా సత్తు పల్లి మండలం సత్యనారాయణ పురం గ్రామంలో ఆదివారం ఉదయం ఆయిల్ పామ్ సాగు లో భాగమైన అంతర్ పంటలు కోకో, వక్కాప్రాసెంగ్ యూనిట్, నర్సరీలను తెలంగాణ ఆయిల్ ఫెడ్ అధికారులతో కలసి చైర్మన్ జంగా రాఘవ రెడ్డి సందర్శించారు. ఆయిల్ పామ్ లో ఏయే పంటలు అంతర్ పంటలు వేసుకోవచ్చు. లాభదయకంగ ఉండి రైతులకు నష్టం రాని పంటలు యేవేవి ఉన్నాయో తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగు లో అంతర్ పంటగా వేసే వక్కా. మొక్కలు ఎకరానికి 220 మొక్కలను వేసుకోవచ్చునని ఆయిల్ పామ్ సాగు నిపుణులు రాజశేఖర్ రెడ్డి చైర్మన్ రాఘవ రెడ్డి కి వివరించారు. ప్రారంభ దశలో మునగ వేసుకోవచ్చని దానిని పెంచే విధానం పై కూడా అవగహన తెలంగాణ లోని ఇతర జిల్లాల ఆయిల్ పామ్ సాగు రైతులకు వివరించాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తన వెంట ఉన్న ఆయిల్ ఫెడ్ అధికారులకు సూచించారు. రైతును రాజు చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకోని పనిచేస్తోందని చైర్మన్ రాఘవ రెడ్డి పెర్కొన్నారు. దానిలో బాగంగానే వ్యవసాయరంగం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి ఎకకాలంలో 2 లక్షల రుణ మాఫీ, ఇపుడు రైతు భరోసా, కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద 12 వేలు అందిస్తూ రైతన్న నేస్తం కాంగ్రెస్ ప్రభుత్వమని ఆచరణ లో చూపిస్తుందని రాఘవ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన రైతు బిడ్డ వ్యవసాయ రంగం విశేష అనుభవం ఉన్న గౌరవనీయులు తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ మంత్రిగా ఉండడం కూడా తెలంగాణ రైతాంగం కు మేలు జరుగుతున్న విషయం తెలిసేందేనన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు పెరుగుతోందని నేడు ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ద్వారా 8 లక్షలకు పైగా పామాయిల్ మొక్కలు అందుబాటులోకి తెచ్చామని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెంచేందుకు ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ స్పెషల్ డ్రైవ్ చెపట్టిందని అందులో భాగంగానే క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తున్నామని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పెర్కొన్నారు. అంతర్ పంటలలో కోకో, దాసిన చక్కా లవంగం, మునగ ఇవి ఆంధ్ర బార్డర్ జిల్లా అయిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేస్తున్నారని ఇవే పంటలు తెలంగాణ ఇతర జిల్లాల్లో నేలలకు అనుకూలమా కాద అన్నది కూడా భూసార పరిక్షలు,ఇతర విషయాలు వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ తెలుసుకోని రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని చైర్మన్ జంగా రాఘవ రెడ్డి వివరించారు. పామాయిల్ రైతులకు ఆయిల్ ఫెడ్ సిబ్బంది క్షేత్రస్థాయితో అందుబాటులో వుండి రైతుల సమస్యలు, అనుమానాలను తొలగించి సాగు విస్తారణ పెంచాలని సూచించారు. ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు రైతులకు కావాల్సిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆదేశించారు.ఆయిల్ పామ్‌లో అంతర్ పంటగా వేరుశనగ, కోకో, పత్తి, నాటుకోళ్ల పెంపకం, ఇతర అంతర్ పంటలను వేసుకొని అధిక ఆదాయం ఎలా పొందవచ్చునో ఖమ్మం రైతుల అనుభావాలను తెలంగాణ ఇతర జిల్లాల పామాయిల్ రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి,అశ్వారావు పేట ప్రాజెక్ట్ మేనేజర్ నాగాబాబు, మేనేజర్ కళ్యాన్ బాబు. డి.వో బాలక్రిష్ణ, రాజశేఖర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



కమలాపూర్ జనవరి 5 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలోని లక్ష్మీపూర్ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెరిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చెరిపెల్లి సంజీవ్, భద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా సల్లూరి పూర్ణచందర్, కార్యదర్శిగా చెరిపెల్లి కార్తీక్, అధికార ప్రతినిధిగా చెరుపల్లి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముత్యాల రమేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ జెండా ఏర్పడిందని అందుకు అనుగుణంగా నూతన కమిటీ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈనెల ఏడవ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు - వేయి గొంతుల సభకు మాదిగలంతా తరలేలా సిద్ధం కావాలన్నారు. ఏబిసిడి వర్గీకరణ అడ్డుకునే వారికి ఆ సభతో వణుకు పుట్టాలన్నారు. నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మంద కృష్ణ అన్న బాటలో నడవడానికి సిద్ధంగా ఉన్నామని ఏబిసిడి వర్గీకరణ పోరులో తన వంతు పాత్ర పోషిస్తానన్నారు.

### అరుణ భౌతిక కాయానికి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి



నెల్లికుదురు జనవరి 5 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీసిపిఐ మండల సభ్యులుమహబూబాబాద్ సిపిఐ పార్టీ ఆఫీస్ బాయ్ గుండోజు రమేష్ సతీమణి గుండోజు అరుణ మృతి చెందడంతోఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి,నియోజకవర్గకార్యదర్శి అజయ్ సారధి రెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించినివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.వారి వెంట బహిష స్వామి,చిర్ర వెంకన్న,పెరుగు కుమార్,రేషపల్లి నవీన్,వీరవెల్లి రవి,ఎండి మహముద్,అనీష్,విజయ్,అనిల్,బైరగోని రమేష్,మండల పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.

### మరిపెడ నివాసి యువనిత్ రెడ్డి కి గోల్డ్ మెడల్




మరిపెడ,జనవరి 05,మేజర్ న్యూాన్ (నూార్య): మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఆర్ఎస్ ప్లాజా బుక్స్ డిస్ట్రిబ్యూటర్,పోప్రై ఈ టర్ రేసు సునీత,సత్తిరెడ్డి దంపతుల పెద్ద కుమారుడు రేసు.యువనిత్ రెడ్డి ఖమ్మం జిల్లాలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుకుంటూ, క్రీడల్లో రాణిస్తున్నారు. ఈ క్రమంలోనే ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ కర్ణాటక రాష్ట్రంలోని పుత్తూరు జిల్లాలో ఇటీవల జరిగిన నేషనల్ భూడోకన్ 42 కరాటే పోటీల్లో మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్ సాధించాడు అదేవిధంగా ఈనెల 4వ తారీఖున హైదరాబాదులో జరిగిన ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ కరాటే పోటీల్లో గెలుపొంధి సిల్వర్ మెడల్ సాధించాడు. దీంతో మున్సిపాలిటీ ప్రజలతో పాటు, బంధుమిత్రులు యువనిత్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

### - దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు




దంతాలపల్లి,జనవరి05 (సూర్య మేజర్ న్యూస్) :మండలంలోని కుమ్మరికుంట్ల బస్టాండ్ వద్ద ఆదివారం అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై పిల్లల రాజు తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వాహన తనిఖీల్లో భాగంగా 40 క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న టీఎస్ 05 యుఎఫ్ 8931 నెంబర్ గల అశోక్ లేలాండ్ వాహనాన్ని పట్టుకున్నట్లు,విచారించగా నిందితులు సూర్యాపేటకు చెందిన కాసం భద్రయ్య, ఆత్మకూరుకు చెందిన డ్రైవర్ బానోతు రమేష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## రెండు లారీలు ఎదురుగా డీకొని...ఇద్దరికి గాయాలు



దంతాలపల్లి,జనవరి05 (సూర్య మేజర్ న్యూస్): రెండు లారీలు ఎదురేదురుగా ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో జరిగింది.స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని రాజస్థాన్ హెూటల్ వద్ద వరంగల్ – ఖమ్మం హైవే రోడ్డుపై ఆదివారం తెల్లవారుజామున ఉదయం 5 గంటల సమయంలో మహారాష్ట్ర నుండి విశాఖపట్నం బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ, ఆంధ్రప్రదేశ్ గుడివాడ నుండి ఉత్తరప్రదేశ్ కు చేపల లోడుతో వెళ్తున్న లారీలు ఢీకొనడంతో మహారాష్ట్ర నుండి వచ్చే లారీలో ఉన్న రాజస్థాన్కు చెందిన డ్రైవర్ ముఫీన్ ఖాన్,ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చే లారీలో ఉన్న హర్యానాకు చెందిన డ్రైవర్ షఫీ ఖాన్ లకు గాయాలయ్యాయి.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి గాయాలైన వారిని 108 లో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి



జఫర్ గడ్, జనవరి 5 మేజర్ న్యూస్ సూర్య: ఆదివారం మండలంలోని రఘునాథపల్లి గ్రామానికి చెందిన పర్ని విజయ గురువారెడ్డి, కర్ర భారతమ్మ ప్రతాపరెడ్డి, పల్లపు స్వరూప సమ్మయ్య లకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆదివారం స్టేషన్ ఘన్పూర్ లోని రైతు వేదికలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజల పాలిట వరప్రదాయని అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్గన్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య రెడ్డి వైస్ చైర్మన్ నూకల ఐలయ్య ఎంపీటీసీ ల ఫోరం జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, పర్ని రవీందర్ రెడ్డి కర్ర లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఊహాగానాలతో రైతులను తప్పుదోవ పట్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే



### రాజకీయ లబ్ధి కోసం రైతులను వాడుకోవద్దు

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

శాయంపేట, జనవరి 5, ( సూర్య న్యూస్) : రైతు భరోసా పథకంపై విధివిధానాలను మంత్రి మండలి ఖరారు చేస్తూ ఉండగా ఊహాగానాలతో రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం సరి కాదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు శాసనసభ్యు లుగా మరియు సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉన్న మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి వ్యాఖ్యలు రైతులను అయోమయానికి గురి చేసేలా ఉన్నాయని అన్నారు. గతంలో సాగుకు యోగ్యం కానీ భూములకు రైతుబంధు ఇచ్చి ప్రజాధనాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరగకుండా సాగు చేసే రైతుకు రైతు భరోసా ద్వారా పంట సాయం అందించాలని ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేస్తుంటే విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. గతంలో రైతులకు రెండుసార్లు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం రైతులు తీసుకున్న రుణాలకు మిత్తిలు కూడా మాఫీ చేయలేదని విమర్శించారు.ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల లోపు రుణమున్న రైతులకు 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.ఇంకా ఏమైనా లోపాలుంటే రాబోయే కాలంలో మిగిలిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పండించిన వరి ధాన్యాన్ని కొనముగాక కొనము అని దబాయించిందన్నారు. సన్న రకం వరి ధాన్యాన్ని పండించిన రైతుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి వరి పండించే రైతును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు మానుకోవాలని, విమర్శలు మానుకోకపోతే సార్వత్రిక ఎన్నికల్లో పట్టిన గతే రాబోయే రోజుల్లో పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి,ప్రపంచ రెడ్డి,రాజిరెడ్డి, రాజు,రాజేందర్,కట్టయ్య, వీరన్న,రాము, తదితరులు పాల్గొన్నారు.

# పరపతి సంఘ క్యాలెండర్ ఆవిష్కరించిన కేఆర్ నాగరాజు



హనుమకొండ ప్రతినిధి , జనవరి 05, మేజర్ న్యూస్ సూర్య:విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార సంఘం సభ్యులకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు సిద్ధోజు విద్యాసాగర్, వేల్పుల దేవా చారి, విష్ణువర్ధన్, ప్రభాకర్ రావు, శ్రీధర్, బ్రహ్మాచారి, శేఖర్, కరుణాకర్, ఆంజనేయులతో పాటు పాల్గొన్నారు.